


ప్రమాణస్వీకారం చేస్తున్న రావి వెంకటేశ్వరరావు. చిత్రంలో మంత్రి రవీంద్ర, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే రాము, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల, వర్ల

చంద్రబాబు నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

- మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు
- ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ
- హాజరైన మంత్రులు పార్థసారథి, రవీంద్ర, సుభాష్

8లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



> సాగునీటి పంట కాలువల మరమ్మతు పనుల్లో ఏటా తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రతిపాదనలు తయారు చేసి పంపడం, ఆమోదం లభించడం ఆలస్యం కావడం రైతులకు శాపంగా మారుతోంది. వర్షాలు, వరదల సమయంలో నీటి పారుదలకు ఆటంకాలు ఎదురై పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఫలితంగా లక్షలాది ఎకరాల్లో పంట నీటి పాలవుతోంది. ఏటా పంట కాలువల మరమ్మతులు రైతులకు ఓ గండంగా తయారైంది.



బందరు కాలువ

మరమ్మతుల గండం

సాగునీటి కాలువల మరమ్మతుల్లో తీవ్ర జాప్యం

ఏటా ఆలస్యంగా ప్రతిపాదనలు

- నిర్వహణ పనుల నిధుల కేటాయింపులో కోత
- తూడు, గుర్రపుడెక్క పెరిగి నీటి పారుదలకు విఘాతం
- ముంపునకు గురవుతున్న పంట పొలాలు
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : రబీ సీజన్‌లో పంట కాలువలకు నీటిని విడుదల చేసేది లేదని అధికారిక ప్రకటన విడుదలైంది. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు జనవరి వరకు కాలువలకు సాగు నీటిని విడుదల చేయాల్సి ఉంది. ఫిబ్రవరి నుంచి జూలై వరకు పంట కాలువలు, డ్రెయినేజీల ఆధునికీకరణ లేదా మరమ్మతులు చేసేందుకు అవకాశం ఉంది. డిసెంబరులోనే కాలువల పనులకు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపితే జనవరిలో ఆమోదం లభించే అవకాశం ఉంటుంది. సాగు నీటి సంఘాలకు ఎన్నికలు డిసెంబరు 11వ తేదీ నాటికి పూర్తికానున్నాయి. ఈ సంఘాల సభ్యుల సూచనలతో వచ్చే వేసవిలో కాలువలలో పూడిక తీత, కాలువ గట్ల బలోపేతం, కాలువల గేట్లకు కనీస మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఏటా ఆలస్యమే

సాగునీటి కాలువల కనీస మరమ్మతులకు సంబంధించిన అంచనాలు తయారు చేయడం, వాటికి ఆమోదం లభించడం ఏటా ఆలస్యంగానే జరుగుతోంది. నీటి పారుదలశాఖ అధికారులు అంచనాలు తయారు చేసి పంపినా ఏప్రిల్ వరకు ఈ పనులకు ఆమోదం లభించదు. ఏప్రిల్‌లో పనులకు ఆమోదం లభించినా కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడానికి నెల రోజుల సమయం పడుతుంది. ఈలోగా జూన్‌లో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. జూన్‌లో అడపాదడపా వర్షాలు కురిస్తే కాలువల్లో కనీసంగా పూడికతీత, గుర్రపుడెక్క, నాచు, తూటుకాడలను పూర్తిస్థాయిలో తొలగించేందుకు అవకాశం ఉండదు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు మసిపూసి మారేడుకాయ అన్న చందంగా పనులు చేసి చేతులు దులుపుకుంటారు. దీంతో ఏడాదంతా పంటకాలువల ద్వారా సాగునీరందక, డ్రెయినేజీలు పొంగిపొర్లి మురుగునీరు సకాలంలో దిగువకు పోక రైతులు ఇబ్బందుల పాలవుతారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఐదేళ్లపాటు కాలువలలో పనులు చేయకుండానే సరిపెట్టారు. దీంతో భారీ వర్షాలు కురిసిన సమయంలో గత రెండు, మూడు సంవత్సరాలుగా ఏడాదికి 70 నుంచి లక్ష ఎకరాల్లో రైతులు పంటలను కోల్పోవాల్సి వచ్చింది.

నిధుల కేటాయింపులో

కోత ఖరీఫ్, రబీ సీజన్‌లో ప్రధాన కాలువల్లో, ప్రధాన డ్రెయినేజీల్లో నీటి ప్రవాహానికి అడ్డులేకుండా తూడు, నాచు, గుర్రపుడెక్కలను తొలగించేందుకు ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ (ఓఅండ్ఎం) పనులు చేసేందుకు నిధులు కేటాయిస్తారు. 2023లో రూ.57 కోట్లను కేటాయించగా, 2024లో రూ.27 కోట్లను కేటాయించారు. 2024లో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో జూన్ వరకు ఓఅండ్ఎం పనుల ప్రతిపాదనలకు ఆమోదం లభించలేదు. అనుమతులు వచ్చాక గుర్రపుడెక్క, తూడు, నాచులను తొలగించే పనులను మాత్రమే చేయాలని నిర్ణయించారు.

బలహీనంగా కాలువ గట్లు

మచిలీపట్నం, పామర్రు, బంటుమిల్లి, కృత్తివెన్ను తదితర ప్రాంతాల్లో పంట కాలువల గట్లు బలహీనంగా ఉన్నాయి. దివిసీమ ప్రాంతానికి సాగు నీటిని సరఫరా చేసే కేఈబీ ప్రధాన కాలువ నుంచి శివారు ప్రాంతాలకు సాగునీటిని సరఫరా చేసే 9వ నంబరు ప్రధాన కాలువ మోపిదేవి మండలం కే-కొత్తపాలెం వద్ద ప్రారంభమవుతుంది. ఈ కాలువకు మరో 10 బ్రాంచ్ కాలువలు ఉన్నాయి. చల్లపల్లి, ఘంటసాల, బందరు తదితర మండలాలకు ఈ బ్రాంచ్ కాలువల ద్వారా సాగు, తాగునీరు అందుతుంది. ఈ 10 బ్రాంచ్‌ల కాలువ గట్లు భోగిరెడ్డిపల్లి, తుమ్మలచెరువు, పెదయాదర, తదితర ప్రాంతాల్లో బలహీనంగా ఉన్నాయి. ఈ వేసవిలో ఈ గట్లను బలోపేతం చేస్తే వర్షా కాలంలో ఇబ్బందులు తప్పుతాయి.

లక్ష ఎకరాల్లో పంట మునక

ఉమ్మడి జిల్లాలో 3.24 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో 2.48 లక్షల హెక్టార్లలో వరి సాగు ఉంది. జూలై, ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు డ్రెయినేజీలు పొంగి ప్రవహించాయి. నాట్లు వేసిన పొలాల్లోని పైరు మునిగిన తర్వాత, డ్రెయినేజీలలో పేరుకుపోయిన గుర్రపుడెక్క తదితరాలను తొలగించే పనులను చేశారు. ఈలోగా ఆగస్టులో కురిసిన భారీ వర్షాల కారణంగా బుడమేరుకు వరద రావడంతో జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా వరిపొలాలు నీట మునిగిపోయి వరిపైరు దెబ్బతింది. ఏటా నాట్లు వేసే జూలై, ఆగస్టు నెలల్లో లేదా పంట చేతికొచ్చే నవంబరు, డిసెంబరు నెలల్లో కురిసే భారీ వర్షాల కారణంగా రైతులు పంటలను కోల్పోయి నష్టపోవడం ఆనవాయితీగా వస్తోంది.



కోడూరు మండలం హంసలదీవిలో ఉప్పునీరు చొచ్చుకురావడంతో చనిపోయిన వరి

అవుట్ ఫాల్ స్లూయిస్‌ల నిర్మాణం జరిగేనా

అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు, నాగాయలంక మండలాల్లో పాలకాయతిప్ప వద్ద రత్నకోడు డ్రెయిన్‌పై, గుల్లలమోద-నాలి గ్రామాల మధ్య మేకల కాలువపై అవుట్ ఫాల్ స్లూయిస్‌ల నిర్మాణం చేసేందుకు రూ.38.75 కోట్లతో అంచనాలు రూపొందించారు. ఇటీవల సాంకేతిక నిపుణులు ఈ ప్రాంతాలను పరిశీలించారు. తుది అంచనాలను రూపొందించి, అవుట్ ఫాల్ స్లూయిస్‌ల నిర్మాణానికి అనుమతులు ఇస్తామని అధికారులు చెబుతున్నారు. కోడూరు మండలం హంసలదీవి, ఇరాలి, తదితర గ్రామాల్లో ఆలస్యంగా వరినాట్లు వేయగా, సుమారుగా 2,500 ఎకరాల్లోకి ఉప్పునీరు చొచ్చుకువచ్చి వరిపైరు గత 15 రోజుల వ్యవధిలో చనిపోయింది.

పోలవరం కాలువలో ఇద్దరు విద్యార్థుల గల్లంతు

ఫొటో షూట్‌కు వెళ్లిన ఆరుగురు స్నేహితులు

- కొత్తూరు తాడేపల్లి సమీపంలో ఘటన
- అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్లు ప్రాంతానికి చెందిన వారిగా గుర్తింపు



శివతేజ(ఫైల్)



మున్వర్(ఫైల్)

విజయవాడ/విజయవాడ రూరల్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి) : సరదాగా ఫొటో షూట్‌కు వెళ్లిన ఆరుగురు స్నేహితుల్లో ఇద్దరు పోలవరం కాలువలో గల్లంతైన ఘటన విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి సమీపంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్లు ప్రాంతానికి చెందిన ఉప్పల శివతేజ(18), ఎండీ మున్వర్(18), రేకపల్లి సంతోష్, మన్యం కిరణ్, ఎండీ ఈసూబ్, రాయని దినేష్ స్నేహితులు. వీరంతా నగరంలోని వివిధ కళాశాలల్లో ఇంటర్ చదువుతున్నారు. స్నేహితులంతా శుక్రవారం సాయంత్రం జక్కంపూడి సమీపంలోని పోలవరం కాలువ ఒడ్డున ఫొటో షూట్‌కు వెళ్లారు. ఆరుగురిలో శివతేజ, మున్వర్‌లు సమీపంలోని కాలువలోకి ఈతకు దిగారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో ఇద్దరు నీటిలో గల్లంతైయ్యారు. దీంతో నలుగురు యువకులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న టూటౌన్ పోలీసులు ఘటనా స్థలం నుంచి వెలగలేరు వరకు పరిశీలించారు. చీకటిపడడంతో వెతుకులాట నిలిపివేసిన పోలీసులు ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు.

తాడు తెగడం వల్లే ప్రమాదం

కాలువలో దిగిన ఇద్దరు యువకులకు ఈత రాదు. కాలువ ఒడ్డున దొరికిన తాడు సహాయంతో లోపలికి దిగినట్టు సమాచారం. నీటి ప్రవాహానికి తాడు తెగిపోవడంతో యువకులు ఇద్దరు గల్లంతైనట్టు తెలిసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడ వెస్ట్ బైపాస్ పనులు పునఃప్రారంభం



- విజయవాడ పశ్చిమ బైపాస్ పనుల్లో భాగంగా చిన్న అవుటపల్లిలో జీరో పాయింట్ దగ్గర కాంట్రాక్టు సంస్థ తిరిగి పనులను పునఃప్రారంభించింది.

6లో

పట్టాభి స్మారక భవనం సాకారమయ్యేనా!

8లో

ఎట్టకేలకు ప్రారంభం!

మల్లవల్లి ఐఆర్‌సీటీసీ రైల్ నీర్ బాట్లింగ్ ప్లాంట్‌లో ఉత్పత్తి శ్రీకారం

కన్నుల పండువగా కోటి దీపోత్సవం

6లో



మామిడి మాయం

విన్నకోట పోస్టాఫీసులో రూ.30 లక్షలు గోల్‌మాల్

చేతివాటం ప్రదర్శించిన గ్రామీణ డాక్ సేవక్

- వృద్ధులు, మహిళల ఆర్‌డీ, సేవింగ్స్ ఖాతాల సొమ్ము స్వాహా
- సంవత్సర కాలంగా సాగుతున్న వ్యవహారం
- మూడు నెలల కింద గుర్తించిన పోస్టల్ అధికారులు
- రూ.17.50 లక్షలు రికవరీ.. ఆ తర్వాత అదృశ్యమైన సదరు ఉద్యోగి
- గుట్టుగా పోస్టల్‌శాఖ విచారణ.. ఆందోళనలో ఖాతాదారులు

(ఆంధ్రజ్యోతి గుడ్లవల్లేరు) : గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామంలోని పోస్టాఫీసులో సుమారు రూ. 30 లక్షలు గోల్‌మాల్ అయ్యాయి. వృద్ధులు, మహిళల ఆర్‌డీ, సేవింగ్స్ ఖాతాలే లక్ష్యంగా గ్రామీణ డాక్ సేవక్(జీడీఎస్) ఈ అవినీతికి పాల్పడింది. గుర్తించిన అధికారులు రూ.17.50 లక్షల వరకు రికవరీ చేశారు. మిగిలిన లెక్కలు తేల్చేలోపు సదరు ఉద్యోగి అదృశ్యమైంది. దీంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళితే... గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామంలో పోస్టాఫీసు(ముదినేపల్లి హెడ్ పోస్టాఫీసు పరిధిలోనిది) ఉంది. ఇక్కడ గ్రామీణ డాక్ సేవక్(జీడీఎస్)గా వరుణ్మాయి రెండేళ్ల నుంచి విధులు నిర్వహిస్తోంది. ఈ పోస్టాఫీసు పరిధిలో కట్టవానిచెరువు, చిన్నగొన్నూరు, పురిటిపాడు, చింతలగుంట, తాడిచర్ల, సుబ్బు చెరువు గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో 1500 మంది వరకు ఖాతాదారులు ఉన్నారు.

అమాయకులే లక్ష్యంగా

గ్రామీణ డాక్ సేవక్ వరుణ్మాయి నిరక్షరాస్యులైన వృద్ధులు, మహిళల ఆర్‌డీ, సేవింగ్స్ ఖాతాలపై కన్నేసింది. ఖాతాదారులు సొమ్ము చెల్లించినప్పుడు పుస్తకాల్లో ఎంట్రీ వేయకుండా, కొన్ని ఎంట్రీ వేసి ఆన్‌లైన్ చేయకుండా చిన్న, చిన్న మొత్తాలు మొత్తంగా రూ.30 లక్షలకు పైగా దారి మళ్లించింది. ఈక్రమంలో పోస్టాఫీసు నుంచి లావాదేవీలు తగ్గిపోయాయి. ఎందుకు తగ్గిపోయాయని పోస్టల్ శాఖ విచారణ ప్రారంభించింది. దీంతో ఉన్నతాధికారులు వస్తున్నారనే సమాచారం తెలుసుకొన్న వరుణ్మాయి పై అధికారులు వస్తున్నారు పుస్తకాలు చూపాలంటూ ఖాతాదారుల నుంచి వందల సంఖ్యలో పుస్తకాలు సేకరించింది. విచారణకు వచ్చిన అధికారులు ఖాతా పుస్తకాల్లో ఎంట్రీలు, ఆన్‌లైన్ నమోదులో తేడాలు గమనించి నిలదీస్తే సుమారు రూ.30 లక్షలు స్వాహా చేసిన విషయం బయటపడింది. దీంతో ఆమె నుంచి అప్పటికప్పుడు రూ.17.50 లక్షలు రికవరీ చేశారు. ఈ విషయం బయటకు రాకుండా రహస్యంగా మరింత లోతుగా పోస్టల్‌శాఖ అధికారులు విచారణ జరుపుతున్నారు. మిగతా 6లో..



విన్నకోట పోస్టాఫీసు ఎదుట బాధితులు (ఇన్‌సెట్‌లో) ఐదు నెలలు నగదు కట్టించుకొని ఎంటర్ చేయని పాస్‌పుస్తకం

స్వాహా సొమ్ము మరింత పెరిగే అవకాశం

అయితే అధికారులు రికవరీ చేసిన సొమ్ము ఖాతాదారుల నుంచి సేకరించి పాస్‌పుస్తకాల్లో ఎంట్రీ చేసి, ఆన్‌లైన్ చేయకుండా మాయం చేసిన సొమ్మే. పాస్‌పుస్తకాల్లో ఎంటర్ చేయనివి, వేలిముద్రలు సరిగా పడలేదని కొందరు వృద్ధులు, మహిళలైన ఖాతాదారుల వద్ద నుంచి వేలిముద్రలు సేకరించి ఫిక్స్‌డ్ సొమ్ము విత్‌డ్రా చేసినవీ ఇంకెంత ఉందో లెక్క తేలాల్సి ఉంది.

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1)మెసర్స్ సత్య అసోసియేట్స్, డి.నం. 10-1-65, మొదటి అంతస్తు జి2, ఆర్‌టిసి స్టాఫ్ క్వార్టర్స్ ఎదురుగా, పిపి రోడ్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534134. నం.2) శ్రీ పులగం శ్రీనివాస్ రెడ్డి, తండ్రి పులగం వెంకట సత్యనారాయణ రెడ్డి, 12-27-27 ఐకియా నగర్, ఎ/7, రిలయన్స్ బంక్ సమీపాన, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211. నం.3) శ్రీమతి పులగం కళ్యాణి, భర్త పులగం శ్రీనివాస్ రెడ్డి, 12-27-27 ఐకియా నగర్, ఎ/7, రిలయన్స్ బంక్ సమీపాన, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211. నం.4) శ్రీ పులగం వెంకట సత్యనారాయణ రెడ్డి తండ్రి పులగం వీర్‌రెడ్డి, 6-26 శివాలయం వీధి, పేకేరు, ఇరగవరం మండలం,పశ్చిమగోదావరి జిల్లా-534320. నం.5) శ్రీమతి పులగం మంగారత్నం, భర్త పులగం వెంకట సత్యనారాయణ రెడ్డి, 6-26 శివాలయం వీధి, పేకేరు, ఇరగవరం మండలం,పశ్చిమగోదావరి జిల్లా-534320 వారి నుండి 04.10.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 03.10.2024 నాటికి రూ.5,83,69,966/- (రూపాయలు ఐదు కోట్ల ఎనభై మూడు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఆరు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి

షెడ్యూల్ - బి : (శ్రీ పులగం శ్రీనివాస్ రెడ్డి, తండ్రి పులగం వెంకట సత్యనారాయణ రెడ్డి కి చెందిన ఆస్తి)
కృష్ణా జిల్లా, నూజివీడు సబ్‌డివిజన్, బాపులపాడు మండలం, బండారుగూడెం గ్రామం, ఎ.01-60 సెంట్లు లోని పశ్చిమం వైపు భూమి ఎ. 0.50 సెంట్లు లేదా 2,420 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలోని ఆర్ ఎస్ నం.39/3 సమీపాన గల ఆస్తి యావత్తు. సరిహద్దులు(స్థలం): తూర్పు:ఎల్‌పినం.12/16లో 40 అ.ల రోడ్,పశ్చిమం:కొండేటి వెంకాయమ్మ భూమి,ఉత్తరం: ఎల్‌పినం.12/16లో 40 అ.ల రోడ్, దక్షిణం: కొండేటి వెంకాయమ్మ భూమి, అన్ని అనుభోగాలతో పై సరిహద్దులతో విస్తీర్ణం ఎ. 00.50సెంట్లు లేదా 2,420చ.గ.ల భూమి.

రిజర్వు ధర: రూ. 25,00,000/-
(రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
11-12-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ-గవర్నర్‌పేట శాఖ, డోర్ నం. 29-36-18, మల్లాది వారి స్ట్రీట్, మ్యూజియమ్ రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ, కృష్ణా - 520002 టెలిఫోన్ నం.0866-2432436, సెల్ నం.9346204818

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ-గవర్నర్‌పేట శాఖ, డోర్ నం. 29-36-18, మల్లాది వారి స్ట్రీట్, మ్యూజియమ్ రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ, కృష్ణా - 520002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0866-2432436, సెల్ నం.9346204818లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకపు తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 10.10.2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1)మెసర్స్ సత్య అసోసియేట్స్, డి.నం. 10-1-65, మొదటి అంతస్తు జి2, ఆర్‌టిసి స్టాఫ్ క్వార్టర్స్ ఎదురుగా, పిపి రోడ్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534134. నం.2) శ్రీ పులగం శ్రీనివాస్ రెడ్డి, తండ్రి పులగం వెంకట సత్యనారాయణ రెడ్డి, 12-27-27 ఐకియా నగర్, ఎ/7, రిలయన్స్ బంక్ సమీపాన, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211. నం.3) శ్రీమతి పులగం కళ్యాణి, భర్త పులగం శ్రీనివాస్ రెడ్డి, 12-27-27 ఐకియా నగర్, ఎ/7, రిలయన్స్ బంక్ సమీపాన, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా-534211. నం.4) శ్రీ పులగం వెంకట సత్యనారాయణ రెడ్డి తండ్రి పులగం వీర్‌రెడ్డి, 6-26 శివాలయం వీధి, పేకేరు, ఇరగవరం మండలం,పశ్చిమగోదావరి జిల్లా-534320. నం.5) శ్రీమతి పులగం మంగారత్నం, భర్త పులగం వెంకట సత్యనారాయణ రెడ్డి, 6-26 శివాలయం వీధి, పేకేరు, ఇరగవరం మండలం,పశ్చిమగోదావరి జిల్లా-534320 వారి నుండి 04.10.2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 03.10.2024 నాటికిరూ.5,83,69,966/- (రూపాయలు ఐదు కోట్ల ఎనభై మూడు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఆరు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూల్ - ఎ :(శ్రీ పులగం శ్రీనివాస్ రెడ్డి, తండ్రి పులగం వెంకట సత్యనారాయణ రెడ్డి కి చెందిన ఆస్తి)
కృష్ణా జిల్లా, ముదినేపల్లి మండలం, కొర్రగుంటపాలెం గ్రామం, స్థలం 290.4+671=961.40చ.గ.లు మొత్తం విస్తీర్ణం లోని డి.నం. 3-36 సమీపాన, ఆర్ఎస్ నం.219/6 సమీపాన గల ఆస్తి యావత్తు. క్రింది సరిహద్దులతో: 1వ ఐటం: డాక్యుమెంట్ నం.2806/2018: తూర్పు: ఈ సర్వే నం.లో ఎక్జిక్యూటంట్ మిగిలిన భూమి, పశ్చిమం: బండి కొండ యొక్క భూమి, ఉత్తరం: సాగిరాజు రామరాజు స్థలం, దక్షిణం: శీలం శ్రీనివాసరావు స్థలం. పై సరిహద్దులతో విస్తీర్ణం 290.4చ.గ.ల స్థలం మరియు అన్ని అనుభోగాలతో స్థలం తదితరాలు. 2వ ఐటం డాక్యుమెంట్ నం.2805/2018: తూర్పు: సాగిరాజు వెంకటసత్యనారాయణ రాజు ఆస్తి, పశ్చిమం: బండి కొండ ఆస్తి, ఉత్తరం: రోడ్ (ఎన్‌హెచ్ 214 భీమవరం-విజయవాడ), దక్షిణం: సాగిరాజు రామ రాజు స్థలం. పై సరిహద్దులతో విస్తీర్ణం 671చ.గ.ల స్థలం మరియు అన్ని అనుభోగాలతో ఆర్‌సిసి బిల్డింగ్ స్థలం.పై సరిహద్దులతో విస్తీర్ణం 290.4+671=961.4చ.గ.ల స్థలం మరియు అన్ని అనుభోగాలతో ఆర్‌సిసి బిల్డింగ్ స్థలం.

రిజర్వు ధర: రూ. 50,00,000/-
(రూపాయలు యాభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
11-12-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ శాఖ, డి.నం. 11/218, మొదటి అంతస్తు, నేని ప్లాజా, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణా-521301 టెలిఫోన్‌నం.08674-243571, సెల్ నం.9394212125

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ శాఖ, డి.నం. 11/218, మొదటి అంతస్తు, నేని ప్లాజా, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణా-521301 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్‌నం.08674-243571, సెల్ నం.9394212125లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకపు తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 10-10-2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

మామిడి.. మాయం!

- తెగుళ్ల బెడద.. ప్రతికూల వాతావరణం.. మార్కెటింగ్ కష్టాలు
- గత ప్రభుత్వ హయాంలో పాలకుల నిర్లక్ష్యం..
- ఎన్టీఆర్ జిల్లాలో 10 వేల ఎకరాల్లో తోటలు నరికివేత
- మామిడి సాగు అంటేనే భయపడుతున్న రైతులు




నరికిన మామిడి చెట్టు

ఫలాల్లో రారాజు.. రుచిలో మేటి.. ఖండాతరాలు దాటిన ఖ్యాతి.. రవాణా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీగా ఆదాయం సమకూర్చిపెట్టే మధుర మామిడికి గడ్డు కాలం దాపురించింది. ఎన్టీఆర్ జిల్లా పరిసరప్రాంతాల్లో 56 వేలకు విస్తరించిన మామిడి సాగు నేడు కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వ వైఫల్యం ప్రతికూల వాతారణ పరిస్థితులు, తెగుళ్ల బెడద, మాసి మంగు, రాతి మంగు, పురుగులు పట్టి కుళ్లిపోవడం, పుచ్చులు రావడం మార్కెటింగ్ కష్టాలతో మామిడి రైతులకు తీవ్ర నష్టాలు వస్తున్నాయి. క్రమక్రమంగా మామిడి సాగు అంటేనే రైతులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. మామిడి రైతులు తోటలను నరికి వేస్తు ఇతర పంటల వైపు మొగ్గు చూపుతున్నారు.


విస్సన్నపేటలో మామిడి మార్కెట్ (ఫైల్‌ఫోటో)

(విస్సన్న పేట, ఆంధ్రజ్యోతి)

మామిడి సాగు ప్రస్తుతం జూదంలా తయారైంది. అదృష్టం కలిసి వస్తే మంచి పంట పండి పెట్టుబడులు అంతంత మాత్రం వస్తాయని.. లేకుంటే దిగుబడి తగ్గి అప్పుల పాలవడం ఖాయమని రైతులు పేర్కొంటున్నారు. ఎరువులు, పురుగు మందులు, కోత కూలి, దమ్ము చేయడం, రవాణా ఖర్చులు మొత్తం కలిపి ఎకరాకు సుమారు రూ.50 వేలు పెట్టుబడి ఖర్చు అవుతోంది. లాభాలు రాకపోతే మళ్లీ అప్పుల పాలవడం రైతులకు ఆనవాయితీగా మారింది.

మసకబారిన ప్రతిష్ట

విస్సన్నపేట పరిసర ప్రాంతాల్లో మామిడికి ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, గుజరాత్, హైదరాబాద్ వంటి జాతీయ మార్కెట్‌లో గొప్ప పేరుండేది. ప్రధానంగా బంగినపల్లి, రసాలు వంటి రకాలకు మార్కెట్‌లో మంచి ధర పలికేది. విస్సన్నపేట మ్యాంగో అని బోర్డులు పెట్టి మరీ విక్రయాలు జరిపేవారు. ఇదంతా గతం ప్రస్తుతం ఇక్కడ మామిడి పేరు చెబితేనే కొనేవారు ముందుకు రావడం లేదు. చెట్లకు పూత దశలోనే రైతులు పెద్ద మొత్తంలో నీరు పెట్టడం.. 10 నుంచి 12 సార్లు పురుగు మందులు పిచికారి చేయడం.. సరైన యాజమాన్య పద్దతులు పాటించకపోవడంతో కాయ పక్వానికి రాకుండానే పుచ్చిపోతున్నది. దీంతో రైతులు కాయలను రోడ్డుపై పడేస్తూ పశువులకు మేతగా వేస్తున్నారు.


గేదెలు తింటున్న మామిడికాయలు (ఫైల్‌ఫోటో)

10 వేల ఎకరాల్లో తోటల నరికివేత

గత వైసీపీ ప్రభుత్వంలో పాలకులు ఎలాంటి రాయితీలు కల్పించకపోవడంతో విస్సన్నపేట, రెడ్డిగూడెం, జి.కొండూరు, మైలవరం, గంపలగూడెం, ఎ.కొండూరు, విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి తదితర చోట్ల సుమారు 56 వేలఎకరాల్లో మామిడి తోటలను రైతులు పెద్ద ఎత్తున నరికి వేశారు. దీంతో 46 వేల ఎకరాలకే తోటలు పరిమితం అయ్యాయి.



ఢిల్లీ శేర్‌ల మాయాజాలం

విస్సన్నపేట పరిసర ప్రాంతాల్లో మామిడి దుకాణాలకు వచ్చి కొనుగోలు చేసే ఢిల్లీ శేర్‌లు సిండికేట్‌గా ఏర్పడి రైతులకు టోకరా వేస్తున్నారు. సేర్‌లు తమకు ఇష్టమైన రేట్లకు మాత్రమే మామిడి కొనుగోలు చేస్తున్నారు. వారు చెప్పిన ధరే ఫైనల్ అవుతోంది. దీంతో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు.

నిలకడ లేని ధరలు

మార్కెట్లో మామిడి ధరలు వైకుంఠపాళిని గుర్తు చేస్తున్నాయి. సీజన్ ప్రారంభదశలో బంగినపల్లి, రసాలు టన్ను ధర రూ.60 వేల నుంచి 70 వేలు పలికితే, తోతాపురి (కలెక్టర్) టన్ను ధర రూ.40 నుంచి రూ.50 వేల వరకు పలుకుతుంది. ఆ ధర కేవలం 10రోజులు మాత్రమే ఉంటుంది. మార్కెట్‌లోకి మామిడి రావడం ప్రారంభం కాగానే టన్ను రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పడిపోతుంది. ఈలోగా ప్రతికూల వాతారణం రైతులను తీవ్రంగా దెబ్బతీస్తుంది. కోల్డ్ స్టోరేజ్‌లు లేకపోవడంతో మామిడిని తక్కువ ధరకే విక్రయించాల్సిన పరిస్థితి

కనుమరుగవుతున్న తోటలు

విస్సన్నపేట, రెడ్డిగూడెం, చాట్రాయి, పరిసర ప్రాంతాల్లో గత ఐదేళ్లుగా మామిడి తోటలు అంతరించిపోతున్నాయి. వేలాది ఎకరాల్లో తోటలను నరికి



రైతులు ఇతర పంటల వైపు మళ్లుతున్నారు. విస్సన్నపేట మండలంలోనే వెయ్యి ఎకరాల్లో మామిడి చెట్లు నరికి వేశారు. దీంతో మామిడి పంట వేగంగా అంతరించి పోతోంది. ఇతర వాణిజ్య పంటలపై రైతులు మొగ్గు చూపుతున్నారు.

వైసీపీ పాలనలో ఉద్యానశాఖ నిర్వీర్యం

2014-19వరకు మామిడి రైతులకు టీడీపీ హయాంలో కాయలకు కవర్లు, చిక్కాలు సబ్సిడీపై అందించే వారు. రైతు సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించేవారు. వైసీపీ ప్రభుత్వం 2019-24వరకు ఉద్యానశాఖను పూర్తిగా నిర్వీర్యం చేసింది. దీంతో రైతులు కుదేలయ్యారు. మరలా ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వంలో కాస్త ఊరట లభిస్తుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్ విస్సన్నపేటలో ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. మామిడి అనుబంధ ఉత్పత్తులు తయారు చేస్తే మామిడి రైతులకు మేలు జరుగుతుంది. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాల్సి ఉంది.

మండలాల వారీగా మామిడి విస్తీర్ణం

విస్సన్నపేట 12,990 ఎకరాలు, రెడ్డిగూడెం 11 వేలు, ఎ.కొండూరు 5,200, మైలవరం 6 వేలు, జి.కొండూరు 4 వేలు, గంపలగూడెం 3,950, తిరువూరు 4 వేలు, కొత్తూరు తాడేపల్లి 100 ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి.

ఖర్చులు కూడా రావడం లేదు

- నందమూరి తిరుమలరావు, రైతు



గత 40 ఏళ్లుగా మామిడి సాగు చేస్తున్నా. పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. తెగుళ్ల బెడద, ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం పెట్టుబడులు అధికం కావడంతో ఖర్చులు కూడా రావడం లేదు. ఇటీవలే ఆరు ఎకరాల్లో మామిడి తోటలను తొలగించి ఇతర పంటలు సాగు చేయాలని భావిస్తున్నా.

పెట్టుబడులు దండగ

- దేశిరెడ్డి ప్రతాప రెడ్డి, చేపూరివారిపాలెం



గత ఏడాది ఐదు ఎకరాలకు రూ.3 లక్షలు పెట్టుబడి పెడితే కేవలం రూ.20 వేలు వచ్చాయి. తీవ్రంగా నష్టపోయా. ఖర్చులు పెరిగాయి. ప్రభుత్వ ప్రోత్సాహం లేదు. ఐదెకరాల్లో పూర్తిగా తోటలను తొలగించి పామాయిల్ సాగు చేస్తా.

యాజమాన్య పద్ధతులు పాటించడం లేదు

- నరేంద్రకుమార్, హెచ్‌వో



రైతులు తోటలను కౌలుకు ఇవ్వడంతో కౌలు రైతులు చెట్లకు పూత వచ్చేందుకు ఇష్టానుసారంగా నీరు పెడుతున్నారు. నాశిరకం మందులు వాడబట్టే నష్టాలు వస్తున్నాయి.

అసెంబ్లీ వేదికగా

అవినీతిలో జగన్‌ది అంతర్జాతీయ స్థాయి

☛ వసంత కృష్ణ ప్రసాద్



ఇబ్రహీంపట్నం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి బాగోతం అంతర్జాతీయ స్థాయిలో ఉందని మైలవరం నియోజవకర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ఏపీలో భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టును కట్టబెట్టేందుకు ప్రయివేటు సంస్థల నుంచి జగన్మోహన్ రెడ్డి రూ.1,750 కోట్లు లంచం తీసుకున్నారని సాక్షాత్తు అమెరికా దర్యాప్తు సంస్థ నిర్ధారణకు వచ్చిందన్నారు. ఎఫ్‌బీఐ తేల్చి చెప్పడమే ఇందుకు నిదర్శమన్నారు. గతంలో ఆయనతో కలిసి పనిచేసినందుకు తెలుగు జాతికి క్షమాపణలు చెప్పారు. జాగ్రత్త పడి ముందుగానే వదిలించుకున్నానన్నారు. జగన్‌తో కొనసాగితే ఆయన చేసే దేశ ద్రోహంలో వైసీపీ నాయకులు భాగస్వాములు అవుతారన్నారు.

జలక్రీడల కేంద్రం ప్రారంభించండి

☛ మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ: జలక్రీడల కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వ హయాంలో నాగాయలంక కృష్ణానది బ్యాక్ వాటర్ పాయలో జలక్రీడల శిక్షణా కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేయగా ఇక్కడ శిక్షణ పొందిన బాలికలు జాతీయ స్థాయిలో పతకాలు సాధించారని గుర్తుచేశారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం జలక్రీడల శిక్షణ కేంద్రాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి అకాడమీలో కార్యకలాపాలు పునరుద్ధరించాలని క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరారు.

కిడ్నీ రోగులను ఆదుకోండి..

☛ కొలికపూడి శ్రీనివాసరావు



తిరువూరు : కిడ్నీ రోగుల సంఖ్య నానాటికీ పెరుగుతూ ఈ ప్రాంతం మరో ఉద్దనంలా మారే ప్రమాదం ఉందని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 2.50 లక్షల మంది కిడ్నీ వ్యాధి బాధితులు ఉన్నట్టు తెలిపారు. ఎ.కొండూరులోని 13 గ్రామాల్లో, గంపలగూడెంలోని 4 గ్రామాల్లో, విస్సన్నపేటలోని 3 గ్రామాల్లో తాగునీటిలో ఫ్లోరైడ్ సిలికాన్ వల్ల ప్రజలు వ్యాధి బారిన పడుతున్నారన్నారు. డయాలసీస్ రోగులకు రూ.10 వేలనుంచి రూ.15 వేలు, మందులు వాడేవారికి రూ.10 వేలు వరకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి నీరు అందించాలని ఎమ్మెల్యే ప్రస్తావించారు.

ఉపాధి హామీ అనుసంధానం చేయాలి

☛ శ్రీరాం తాతయ్య




జగ్గయ్యపేట : వ్యవసాయానికి ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేయాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో జాబ్ కార్డులు దుర్వినియోగం చేశారని, కళాశాల విద్యార్థులకు కూడా కార్డులు ఇచ్చి అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వటంపై హర్షం వ్యక్తం చేశారు.


ఆలయ ప్రాంగణంలో వెలిగిస్తున్న దీపాలు

కన్నుల పండువగా కోటి దీపోత్సవం

నాగాయలంక, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : శ్రీరామపాదక్షేత్రం గంగాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం పురస్కరించుకుని శుక్రవారం రాత్రి కోటి దీపోత్సవం కన్నులపండువగా జరిగింది. పుష్కరఘాట్ నుంచి ఆలయం వరకు వివిధ ఆకృతుల్లో కోటి దీపాలను వెలిగించి తిమిరాలను తరిమివేశారు. కేదారనాథ్, రుషికేష్, భీమశంకర్, వైద్యనాథ్, ఓంకారేశ్వర్, నాగేశ్వర్, సోమనాథ్, మహేశ్వర్, కాశీవిశ్వనాథ్, మల్లిఖార్జున్ తదితర శివలింగాకృతులలో దీపాలను ఆలయ అర్చకులు వెలిగించి శివనామ స్మరణలను చేశారు. దీపోత్సవాన్ని వీక్షించటానికి మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు విరివిగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సతీమణి విజయలక్ష్మి, కుమారుడు మండలి వెంకట్రామ్, తహసీల్దార్ ఎం.హరనాథ్ ఆలయ కమిటీ ఛైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు గ్రామప్రముఖులు పాల్గొన్నారు.


ఎంపీ బాలశౌరిని సత్కరిస్తున్న సాగునీటి సంఘాల ప్రతినిధులు

కృష్ణాబోర్డు విజయవాడలో ఏర్పాటు చేయాలి

ఆటోనగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వం అనాలోచితంగా కృష్ణా బేసిన్ దాటి విశాఖపట్నంలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని సాగునీటి సంఘాల సమాఖ్య ప్రతినిధులు ఎంపీ బాలశౌరిని కోరారు. అమరావతి రాజధాని అంతర్భాగమైన విజయవాడలోనే బోర్డును ఏర్పాటు చేయాలని శుక్రవారం ఎంపీ వల్లభనేని బాలశౌరికి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, గుండవపనేని శ్రీనివాసరావు, బొర్రా అశోక్ కుమార్, గుండపనేని ఉమావర ప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు వినతిపత్రం అందజేశారు.

సీసీ కెమెరాలు పునరుద్ధరించండి

- కోడూరులో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

కోడూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను పునరుద్ధరించాలని, స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా దర్యాప్తు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు తెలిపారు. శుక్రవారం కోడూరు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు, రికార్డులను ఎస్పీ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మహిళా రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సైబర్ నేరాలపై, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్, సీఐ యువకుమార్, ఎస్ఐ చాణిక్య, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయికి జగన్ అవినీతి

- అదానీ, జగన్‌ల మధ్య జరిగిన ఒప్పందం రద్దు చేయాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాబూరావు డిమాండ్



అదానీ, వైఎస్ జగన్‌ల మధ్య చీకటి ఒప్పందాలు, అవినీతిని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

గవర్నర్‌పేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వైఎస్ జగన్మోహనరెడ్డి అవినీతి అంతర్జాతీయ స్థాయికి చేరిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు ధ్వజమెత్తారు. పారిశ్రామిక వేత్త అదానీ, వైఎస్ జగన్‌ల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదానీ కుంభకోణంపై విచారణ జరపాలని, ఆ ఒప్పందంతో సంబంధం ఉన్న అందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సాయంత్రం బీసెంట్ రోడ్డులోని మహంతి మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదానీ చిత్రపటాన్ని కటకటాల్లో ఉంచి సంకెళ్లను వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ప్లకార్డులు చేతబూని అదానీ, జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ, మోదీతో కుమ్మక్కు అయిన జగన్, అదానీతో కలిసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని, అమెరికాలో నమోదైన కేసుకు జగన్ బాధ్యత వహించాలని అన్నారు. రూ. 1750 కోట్ల ముడుపులు అందాయని పక్కాగా చెప్పారంటే జగన్, అదానీ చీకటి ఒప్పందాలు నిజమేనని తేలాయన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఒప్పందాలను పూర్తిగా రద్దుచేసి ప్రజలపై భారం లేకుండా చేయాలన్నారు. అదానీ కంపెనీలతో ఎటువంటి ఒప్పందాలు లేకుండా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఈ కుంభకోణంపై ప్రస్తావించడంలేదని, న్యాయవిచారణకు ప్రభుత్వం ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. అదానీకి గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం కేటాయించిన స్థలాలను రద్దు చేయాలని కోరారు. అదానీ స్మార్ట్ మీటర్లను పెట్టుకోవద్దని, వాటిని తిరస్కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిరసన కార్యక్రమంలో సీపీఎం నేతలు దోనేపూడి కాశీనాథ్, బోయ సత్యబాబు, బి.రమణారావు, కె.దుర్గారావు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

23, 24 తేదీల్లో ఓటరు ప్రత్యేక క్యాంపులు

విజయవాడ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లావ్యాప్తంగా నవంబరు 23, 24 తేదీలలో 'ప్రత్యేక ఓటరు క్యాంప్'ను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి నిధి మీనా శుక్రవారం ఎన్నికల యంత్రాంగాన్ని ఆదేశించారు. రెండు రోజుల పాటు ఓటర్ల అభ్యంతరాలు, సవరణలకు ఈ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చు. ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలు, తప్పుల సవరణ, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు, శాశ్వతంగా వలసవెళ్లిన ఓట్ల తొలగింపులు తదితరాల కోసం ఈ క్యాంపులను ఓటర్లు వినియోగించుకోవచ్చు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు ఓటు కోసం ముందస్తుగా ఈ క్యాంపులో దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వీరికి అర్హత వచ్చిన తర్వాతే అధికారికంగా ఓటర్లుగా నమోదు చేస్తారు. ఓటర్ల జాబితాలో తప్పులున్నా సరిచేయించుకోవచ్చు. ముసాయిదా ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలుంటే వాటిని కూడా క్యాంపులలో తెలియచేయవచ్చు. జనవరి 6, 2025న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్న నేపథ్యంలో, ఈ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రత్యేక క్యాంపులు గ్రామాలు, వార్డులు, డివిజన్ల పరిధిలోని పోలింగ్ స్టేషన్లలోనే నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక క్యాంపులు పనిచేస్తాయి.

పోరాటాలతోనే మహిళా సాధికారత

- సీఐటీయూ జాతీయ కార్యదర్శి సింధు

పెనమలూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : దేశంలో కేంద్ర ప్రభుత్వ, అనుబంధ సంస్థల్లో వివిధ హోదాలలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిరంతర పోరాటాలతోనే సాధ్యమవుతుందని సీఐటీయూ జాతీయ కార్యదర్శి ఏఆర్ సింధు అన్నారు. శుక్రవారం పోరంకిలోని మురళీ గార్డెన్స్‌లో రెండు రోజుల కాన్ఫెడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంటు ఎంప్లాయీస్, కార్మికుల జాతీయస్థాయి సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలంతో పాటు మహిళా ఉద్యోగుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం కఠినమైన చట్టాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 77ఏళ్లయినా మహిళా ఉద్యోగులపై లైంగిక దాడులు జరగడం విచారకరమన్నారు. ప్రధాన నగరాల్లో మహిళా ఉద్యోగుల సంతాన సంరక్షణ కోసం ఖచ్చితంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా ఉద్యోగులకు అదనంగా పన్నెండు రోజులు సెలవులను మంజూరు చేయాలన్నారు. సంఘ జాతీయ అధ్యక్షులు రూపక్ సర్కార్ మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులపై జరుగుతున్న అఘాయిత్యాలపై విచారణ తొంబై రోజుల్లోనే పూర్తి చేయాలని కోరారు. కోవిడ్ సమయంలో నిలిచిపోయిన 18నెలల డీఏలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ముందుగా మహిళా ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎన్నో పోరాటాలు చేసిన దివంగత నేత కామ్రేడ్ సీతాలక్ష్మికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర విభాగ కార్యదర్శి ఎ.అజీజ్, ఉమన్ సబ్ కమిటీ ఛైర్మన్ మనీసా మజుందార్, కన్వీనర్ సుశీలారాణి, పూర్వ కన్వీనరు ఉష, ఎస్వీ యాదవ్, కె.రమాదేవి, ఎం.రాజలక్ష్మి, వి.నాగేశ్వరరావు, కేవీ రమణారావు, మహిళా ఉద్యోగ సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వెస్ట్ బైపాస్ పనులు పునరుద్ధరణ

విజయవాడ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): విజయవాడ పశ్చిమ బైపాస్ పనుల్లో భాగంగా జీరో పాయింట్ దగ్గర కాంట్రాక్టు సంస్థ పనులను పునఃప్రారంభించింది. ఎన్‌హెచ్-16 దగ్గర చిన్న అవుటపల్లిలో విజయవాడ పశ్చిమ బైపాస్ ప్రారంభమౌతున్న ప్రాంతాన్ని జీరో పాయింట్ అంటారు. ఇక్కడ ఆర్‌టీబీకి అనుసంధానంగా అప్రోచ్ రోడ్డును నిర్మించారు. ఈ అప్రోచ్ రోడ్డు ఎన్‌హెచ్-16 దగ్గర అనుసంధానమయ్యే చోట సరిగా కలవలేదు. కాంట్రాక్టు సంస్థ ఈ సమస్యకు పరిష్కారంగా పునరుద్ధరణ పనులను చేపడుతోంది. తిరిగి అప్రోచ్‌ను కొంత మేర తొలగిస్తూ మట్టిని మరోచోట పోగుచేస్తున్నారు. ఈ అప్రోచ్ వాల్‌ను ఎన్‌హెచ్-16కు తేలిగ్గా అనుసంధానమయ్యేలా ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తోంది.


క్వారీవద్ద ఆందోళన చేస్తున్న జనసేన నాయకులు

మట్టి రవాణా అడ్డుకున్న జనసైనికులు

ఎ.కొండూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గోపాలపురం వద్ద అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను తిరువూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మనుబోలు శ్రీనివాసరావు, పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం అడ్డుకున్నారు. గ్రామ సమీపంలోని కొండగట్టు ప్రాంతం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారన్న విషయాన్ని కొందరు జనసేన పార్టీ దృష్టికి తేవడంతో ఇన్‌చార్జి మనుబోలు కార్యకర్తలతో కలిసి వాహనాలను అడ్డుకున్నారు. ఆర్డీవో కె.మాధురీ, ఎ కొండూరు తహసీల్దార్ ఆశయ్యకు సమాచారం ఇచ్చినా స్పందించకపోవడంతో టిప్పర్లకు వాహనాలు అడ్డుపెట్టారు. అటవీ భూమిని ఆక్రమించి మట్టిమాఫియా ఆ ప్రాంతంలోని మట్టిని తరలిస్తున్నదని వారు ఆరోపించారు. సమాచారం ఇచ్చినా స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ క్వారీ విషయాన్ని పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతామన్నారు. గట్టువద్దే జనసైనికులతో దీక్షచేపట్టి వంటావార్పు నిరసన సాగించారు. క్వారీ వద్దకు వెళ్లిన జనసైనికులను మట్టి మాఫియా అనుచరులు బెదిరిస్తున్నారని మనుబోలు శ్రీనివాస్ ఆరోపించారు.

విన్నకోట పోస్టాఫీసులో రూ.30 లక్షలు గోల్‌మాల్

(5వ పేజీ తరువాయి)

పరారీలో సదరు ఉద్యోగి

పోస్టల్ అధికారుల విచారణ తర్వాత నుంచి సదరు ఉద్యోగి కనిపించడంలేదు. అంగలూరు గ్రామంలో అద్దెకు ఉన్న ఇల్లు కూడా ఖాళీ చేసి వెళ్లిపోయినట్టు సమాచారం. ఆమె భర్త రాజు కూడా తాత్కాలిక పద్ధతిలో పోస్టల్‌శాఖలో పనిచేస్తున్నారు. వీరిద్దరూ కలిసి తమ సొమ్ము స్వాహా చేశారని ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు వస్తున్నారని ఖాతాదారుల నుంచి సేకరించిన పుస్తకాలు కూడా కనిపించకుండా చేసినట్టు సమాచారం.

పాస్‌పుస్తకాల్లో ఎంటర్ చేసిన డబ్బు ఇవ్వగలం

- చల్లా అప్పారావు, గుడివాడ పోస్టల్ సూపరింటెండెంట్

విన్నకోట పోస్టాఫీసు నుంచి రెగ్యులర్‌గా వచ్చే ఇన్‌కమ్ తగ్గిపోగా అనుమానం వచ్చి ఖాతాదారుల నుంచి మేము సేకరించిన పాస్‌పుస్తకాలు భద్రంగానే ఉన్నాయి. గ్రామీణ డాక్ సేవక్ సేకరించిన వాటి గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వరుణ్మాయిని సస్పెండ్ చేశారు. ఆమె ఆచూకీ మాకూ తెలియడంలేదు. పాస్ పుస్తకాల్లో ఎంటర్ చేసి ఉన్న సొమ్ముకు భయంలేదు. ఎవరైతే ఆమెకు డబ్బు ఇచ్చినా పాస్‌పుస్తకాల్లో జమ చేయలేదో ఆ డబ్బు ఆమె వద్ద నుంచి రికవరీ చేసి ఖాతాదారులకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. తొలి ఎంక్వైరీలోనే ఫ్రాడ్ గుర్తించి ఆమె వద్ద నుంచి సుమారు రూ.17.50 లక్షలు రికవరీ చేశాం.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్ 110,119, 130
చికెన్ విత్ స్కిన్ 200
చికెన్ స్కిన్‌లెస్ 210

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 585

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గన్నవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : రోగుల ఇంటి వద్దకే వెళ్లి సేవ లందిస్తున్న 104 ఉద్యోగులను నిర్లక్ష్యం చేయటం సరికాదని అసోసియేషన్ జిల్లా కోశాధికా రి బి.సుబ్బారావు అన్నారు. 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పురుషోత్తపట్నం సర్పంచ్ మాదల రోహిణికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ, సకాలంలో వేతనాలు అందించకపోవటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా కేవలం రూ.50వేలు ఖర్చుతో నిర్వహించవచ్చునని తెలిపారు. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పీఎఫ్ సొమ్మును తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. డీఈవో ఉమా తదితరులు పాల్గొన్నారు.

యంత్రాల వైపు మొగ్గు!

- ముమ్మరంగా కొనసాగుతున్న వరి కోతలు
- తగ్గుతున్న కూలీల ఖర్చులు
- ప్రభుత్వ నిర్ణయంతో ధాన్యం కొనుగోలుకు ముందుకు వస్తున్న మిల్లర్లు




యంత్రంతో కోస్తున్న వరికోత.. ఆరబెట్టిన ధాన్యం

(ఉయ్యూరు - ఆంధ్రజ్యోతి)

ఉయ్యూరు పరిసర ప్రాంతాల్లో వరికోతలు ముమ్మరంగా సాగు తున్నాయి. పెరిగిన ఖర్చులు, కూలీ రేట్లతో పండించిన పంటను యంత్రాలతో కోయించేందుకు రైతులు మొగ్గుచూపుతున్న పరిస్థితుల్లో వరికోత యంత్రాలకు డిమాండ్ పెరిగింది. యంత్రంతో కోసేందుకు ఎకరాకు అయ్యే ఖర్చు రూ. 8నుంచి 9వేలు అవుతుంది. కూలీలతో కోత కోయించి, కట్టేత, కుప్పవేసి నూర్పిడికి అయ్యేఖర్చు రెండింతలు అవడం, వాతావరణం మారి మబ్బులు కమ్మిన పరిస్థితుల్లో కూలీలకు మరింత డిమాండ్ పెరిగి కూలీ రేటు ఆకాశానంటుతుందన్న భయంతో యంత్రంతో కోత కోయించేందుకు రైతులు ఇష్టపడుతున్నారు. దీనికి తోడు రైతుఇష్టం వచ్చిన చోట ధాన్యం అమ్ముకో వచ్చ ని ప్రభుత్వం ప్రకటించడంతో మిల్లర్లు ధాన్యం సేకరణకు ముందుకు వస్తున్నారు. యంత్రంతో కోత కోయించి వరిగడ్డి నష్టపోతున్నప్పటికి కూలీలతో కోత కోయించేందుకు రైతులు వెనుకాడుతున్నారు. యంత్రంతో కోయించి రోడ్ల పక్కన, ఖాళీ ప్రదేశాల్లో వడ్లు ఆరబెట్టి తేమశాతం తగ్గేలా రైతులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉయ్యూరు మండల పరిధిలో షుమారు 14వేల ఎకరాల్లో వరిసాగు చేయగా ఇప్పటికే రెండు వేల ఎకరాలకుపైగా యంత్రాలతో కోతలు కోసినట్టు మండల వ్యవసాయ అధికారి నిస్సీగ్రేస్ తెలిపారు.

కూలీ ఖర్చుకు జడిసి



వరి పంటను కూలీలతో కోయిస్తే అయ్యే ఖర్చుకు బెంబేలెత్తి యంత్రంతో కోత కోయించి ఆరబెట్టి మిల్లుకు తోలుతున్నాను. నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశాను. వాతవరణం బాగున్న పరిస్థితుల్లో యంత్రం కోతకు రైతుల ఇష్టపడుతున్నారు.

- జంపాన శివరామ ప్రసాద్, కౌలు రైతు

తెలిగ్గా పని అయిపోతుంది



యంత్రం కోతతో తెలిగ్గా పని అయిపోతుంది. కూలీల కోతకు అయ్యే ఖర్చుకంటే చాలా తక్కువ అవుతుంది. వరిగడ్డి నష్టపోయినప్పటికి కూలీల ఖర్చుతో పోలిస్తే తక్కువ కావడంతో రైతులు యంత్రం కోతకు ఇష్టపడుతున్నారు.

- ఆరేపల్లి శ్రీనివాసరావు, కౌలు రైతు



గన్నవరం విమానాశ్రయం నుంచి స్విమ్మింగ్ పోటీలకు వెళ్తున్న విద్యార్థులు

జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఈడుపుగల్లు విద్యార్థులు

గన్నవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు నలుగురు విద్యార్థులు వెళ్లారు కంకిపాడు మండలం ఈడ్పుగల్లులోని స్విమ్మింగ్‌లో శిక్షణ పొందిన వర్షిత్ రోహన్, కెవి నాయుడు, బి.జిగ్గనాష్ జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శుక్రవారం గన్నవరం విమానాశ్రయానికి వచ్చా రు. అక్కడ నుంచి గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఇండిగో విమానంలో ముంబై వెళ్లారు. ఈ సందర్భగా కోచ్ నవీన్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో రాణించిన విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపికయ్యారన్నారు. అక్కడ చక్కటి ప్రతిభ చూపి మంచి పతకాలతో రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



విజేతలతో నెక్స్ట్‌జెన్ ఉపాధ్యాయులు

విలువిద్య పోటీల్లో కానూరు నెక్స్‌జెన్ విద్యార్థులకు పతకాలు

పెనమలూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : 68వ రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలలో స్థానిక కానూరు తులసీనగర్‌లోని నెక్స్ట్‌జెన్ విద్యార్థులు సత్తాచాటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రవి తెలిపారు. ఆరో తరగతి విద్యార్థిని షేక్ హస్నా రెండు రజత పతకాలను గెలుపొంది, 2025లో జరిగే అండర్-13, 15పోటీలకు ఎంపికైంది. ఎనిమిదో తరగతి విద్యార్థి షేక్ ముజీమిల్ బంగారు, వెండి పతకాలను గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విజేతలను ప్రిన్సిపాల్ వాసంతి, స్పోర్ట్స్ హెచ్ఓడీ యశ్వంత్‌లు అభినందించారు.



విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బాక్సింగ్‌లో ఉయ్యూరు విద్యార్థుల ప్రతిభ

ఉయ్యూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల బాక్సింగ్ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనపరచి పతకాలు సాధించారు. మచిలీపట్నంలో జరిగిన 68వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ బాక్సింగ్ పోటీల్లో ఉయ్యూరు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించారు. బాలికల 36-48 కేజీల విభాగంలో సయ్యద్ తస్వీర్, బాలుర 46- 48 కేజీల విభాగంలో సిద్ర జబీన్, 32-34 కేజీల విభాగంలో నందకిషోర్ కాంస్య పతకాలు సాధించారు. శిక్షకుడు వైవీఎస్ ఉమా మహేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ జీవీ రమణ, హనుమంతరావు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అభినందించారు.

70మందికి కంటి ఆపరేషన్లు

హనుమాన్‌జంక్షన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపు మేరకు జంక్షన్‌లో గురు వారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబి రంలో 70 మందికి ఆపరేషన్లు అవసరం ఏర్పడినట్లు జనసేన గన్నవరం నియోజక వర్గం మీడియా సెల్ కో-ఆర్డినేటర్ గరికపాటి శివశంకర్ శుక్రవారం తెలిపారు. పవన్ కల్యాణ్ పిలుపు మేరకు ఇప్పటి వరకు విజయవాడ శంకర్ నేత్రాలయం సౌజన్యంతో నియోజకవర్గంలో నాలుగు శిబిరాల ద్వారా వెయ్యి మందికి ఉచితంగా నేత్ర పరీక్షలు చేయించి నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు

హనుమాన్‌జంక్షన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలి ఘటనపై శుక్రవారం జంక్షన్ పీఎస్‌లో కేసు నమోదయ్యింది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు ప్రకారం.. జంక్షన్‌కు చెందిన పెదపూడి లిజీ (70) స్థానిక విజయవాడ రోడ్డులో బస్టాండ్ ఎదురుగా ఈ నెల 20న రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. తీవగాయాలు కాగా ఏలూరు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి నుంచి బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



పాడి రైతులకు సమీకృతదాణా అందజేస్తున్న పశువైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని, రైతులు

సంపూర్ణ సమీకృతదాణాతో ఎంతో మేలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : పశువు లకు అవసరమైన అన్ని రకాల పోషక పదార్థాలతో తయారు చేసిన సమీకృత దాణాతో పాల ఉత్పత్తి పెరిగి రైతుకు అదనపు ఆదాయం సమకూరుతుందని పశువైద్యురాలు దుర్గాభవాని సూచించారు. అంపాపురం పరిధిలోని కోడూరుపాడు, వీరవల్లి, బండారుగూడెం, ఉమామహేశ్వరపురం గ్రామాల రైతులకు సమీకృతదాణాను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఏ సామ్రాజ్యం, పార్వతి, కోడె బోయిన బాబీ, సూర్రెడ్డి బెనర్జీ, సుంకర రాజా, వేణుగోపాల్, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.



రోడ్డు, డ్రెయిన్ పరిశీలిస్తున్న ఏఈతో చర్చిస్తున్న టీడీపీ నేతలు

రోడ్డు, డ్రెయిన్ నిర్మాణంపై అధికారుల పరిశీలన

కంకిపాడు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : భద్రాచలం వారి రోడ్డు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో పంచాయతీరాజ్ అధికారులు కదిలారు. శుక్రవారం భద్రాచలం వారి వీధిలో రోడ్డు, డ్రెయిన్ నిర్మాణంపై సాధ్యా సాధ్యాలను పీఆర్ ఏఈ వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వణుకూరు విక్రమ్, బీజేపీ నాయకులు మోతుకూరి వేణు, గ్రామస్థులు తంబాబత్తుల అంజిబాబు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్ వేళల్లో మార్పు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : కొత్తపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ వేళలను శనివారం నుంచి మార్పు చేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గుడివాడ జి.బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని బిళ్లనపల్లి, ఆశ్రమం, కొత్తపల్లి ఫీడర్లలో వ్యవసాయ అవసరాలకు అందజేసే 3ఫేజ్ విద్యుత్‌ను ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఇవ్వడం జరుగు తుందని శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, నూతన బ్రేకర్ ఏర్పాటు నిమిత్తం విద్యుత్ వేళల్లో మార్పులు చేసినట్లు తెలిపారు.

మానవ మనుగడకు నాసా కృషి

హనుమాన్‌జంక్షన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నాసా అంతరిక్ష పరిశోధనలు మీద ప్రతి విద్యార్థికి అవగాహన ఎంతో అవసరమని పెదపాడు ఎస్సై కెఎస్.సతీష్ అన్నారు. శుక్రవారం స్థానిక నూజివీడురోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు నాసా స్పేస్ కాంటెస్ట్ కిట్లు పంపిణీ చేశారు. ఎస్సై చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి నాసా సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. విద్యాసంస్థల ఏజీఎం పార్థసారధి, రీజనల్ ఇన్‌చార్జ్ ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు ఐడీబీఐ మెరుగైన సేవలు



ఉయ్యూరులో ఐడీబీఐ బ్యాంకును ప్రారంభిస్తున్న జీఎం వి.వాసుదేవన్

ఉయ్యూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : దేశ వ్యాప్తంగా 2100 శాఖలతో ఖాతాదారులకు సత్వర మెరుగైన సేవలందిస్తూ రూ. 5 వేల కోట్ల లాభంతో ఐడీబీఐ బ్యాంకు ప్రజల మన్ననలు పొందుతుందని బ్యాంకు జనరల్ మేనేజర్, డిప్యూటీ జోనల్ హెడ్ వి. వాసుదేవన్ అన్నారు. ఉయ్యూరు రావిచెట్టు బజార్‌లో నూతన భవనంలో బ్యాంకు శాఖను ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ వెంకటేశ్వర రావు, సుధీర్ టింబర్ డిపో అధినేత నూకల సాంబశివరావు, పట్టణ ఎస్సై విశ్వనా థ్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. బ్యాంకు సీనియర్ రీజినల్ హెడ్ ఆర్.సాయికృష్ణ, బ్రాంచ్ మేనేజర్ జడ్డు కిరణ్‌కుమార్, యెనిగళ్ల కుటుంబరావు, పలువురు ప్రముఖులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేసిన ప్రియుడిపై కేసు

పెనమలూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఇంతకు ముందే వివాహమై భార్య, పిల్లలున్న వ్యక్తి మరో వివాహితతో శారీరక సంబంధం పెట్టుకొని పెళ్లి చేసుకొంటానని చేసుకోకుండా మోసం చేసి వేధిస్తున్న వ్యక్తిపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు.. తాడిగడప మునిసిపాలిటీ పోరంకి కుమ్మరి బజార్‌కు చెందిన ఒక మహిళకు వివాహమై ఒక పాప ఉంది. తన భర్తతో వచ్చిన విభేదాల కారణంగా విడిగా ఉండి కుట్టుమిషన్‌తో ఉపాధి పొందుతోంది. ఈ క్రమంలో తనవద్దకు బట్టలు కుట్టించుకోవడానికి వచ్చే ఒక మహిళ తాను ఇవ్వాల్సిన డబ్బును తన భర్త సుందర్ ఫోన్ నుంచి ఫోన్‌పే ద్వారా పంపించేది. ఈ క్రమంలో అతను మహిళా టైలర్ నంబరుకు ఫోన్ చేసి తాను ఇష్టపడుతున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకుని, రెండుసార్లు అబార్షన్ కూడా చేయించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను వాడుకున్న సుందర్ ఇప్పుడు మాట తప్పి వ్యవహరిస్తున్నాడని, తన వద్ద కొద్దిపాటి బంగారాన్ని, నాలుగు లక్షల డబ్బును వాడుకొని మోసం చేశాడని తనకు న్యాయం చేయాలని మహిళా టైలర్ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేశారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న లక్ష్మీశ్రీనివాస్, సుధారాణి

ఇన్నర్‌వీల్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

ఉయ్యూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఇన్నర్‌వీల్ క్లబ్ సేవలు ప్రశంసనీమయని క్లబ్ జిల్లా 302 చైర్మన్ ఎ.లక్ష్మీశ్రీనివాస్ అన్నారు. చైర్మన్ అధికార పర్యటనలో భాగంగా శుక్రవారం ఉయ్యూరు క్లబ్‌ను సందర్శించి క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీ లించారు. శ్రీరామకృష్ణ టింబర్ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో స్థానిక అధ్యక్షురాలు నర్రా సుధారాణి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ చేసిన, చేస్తున్న సేవా కార్యక్రమాలను సుధారాణి, కార్యదర్శి అన్నేరాణి తెలియజేశారు. కవిత, పద్మ, నూకల లక్ష్మి, ప్రమీళ, రత్న, ఉషారాణి, రమా తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఐదేళ్లు అక్రమాలు గుర్తుకు రాలేదా?

వైసీపీ జడ్పీటీసీ ఏఈ రాణిపై తెలుగు మహిళ రమా మండిపాటు

గన్నవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వైసీపీ జడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతున్నారని తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు మేడేపల్లి రమా మండిపడ్డారు. గత 5ఏళ్ల కాలంలో అన్యాయంగా కేసులు, కట్టడాలు కూల్చివేసినప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, జడ్పీటీసీగా గెలిచిన మూడేళ్ల కాలంలో ఒక రోడ్డు నిర్మాణం కాని, ప్రజా సమస్యలను కాని పరిష్కరించారా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరుడు గొంది పరంధామయ్య ప్రభుత్వ వాగు స్థలం ఆక్రమించి అద్దెలకు ఇచ్చుకుని అక్రమ కట్టడాలు నిర్మిస్తే అధికారులు మూడుసార్లు నోటీసులిచ్చినా స్పందించలేదన్నారు. అధికార అండదండలతో చేసిన ఆక్రమణలను సీఆర్‌డీఏ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు కూల్చివేస్తే దానిని కక్షసాధింపు చర్యగా అభివర్ణించటంపై సిగ్గుచేటన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంపై దాడిచేసి బాధితులపైనే అక్రమణ కేసులు, నాయకుల ఆస్తులు కూల్చివేసినప్పుడు జడ్పీటీసీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. ఇకపై కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై తప్పుడు ప్రకటనలు ఇస్తే సహించేది లేదని హెచ్చరించారు.



విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందజేస్తున్న మారుబోయిన కోటేశ్వరరావు

విలువలతో కూడిన విద్య అవసరం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : సామాజిక విలువలతో కూడిన విద్య ద్వారా లక్ష్యసాధనతో పాటు మానవత్వం అలవడుతుందని మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. మల్లవల్లి హైస్కూల్ హెచ్ఎం కృష్ణమోహన్ ఆధ్వర్యంలో మానవత సేవా సంస్థ సహకారంతో శుక్రవారం నిర్వహించిన కెరీర్‌గైడెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్య ద్వారానే ఉన్నతశిఖరాలు అధిరోహించవచ్చని, తద్వారా సమాజంలో గౌరవమర్యాదలు కలుగుతాయని కెరీర్‌గైడెన్స్ డైరెక్టర్ లలితాకామేశ్వరి విద్యార్థులకు సూచించారు. గత సంవత్సరం పరీక్షల్లో ప్రధమ, ద్వితీయ స్థానం సాధించిన 6,7,8,9 తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు ప్రతిభా పురస్కారపత్రం అందజేశారు.



బాపులపాడు ఈవోపీఆర్డీ కార్యాలయం నుంచి పంచాయతీ సిబ్బంది పని విధానంపై సమీక్షిస్తున్న డీఎల్పీవో సంపతకుమారి

స్వర్ణ పంచాయతీతో పారదర్శకత

గుడివాడ డీఎల్పీవో సంపతకుమారి

హనుమాన్‌జంక్షన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ పాలన మరింత పారదర్శకంగా నిర్వహించడానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేసిన స్వర్ణ పంచాయతీ కార్యక్రమాన్ని సచివాలయం కార్యదర్శులు వేగవంతం చేయాలని గుడివాడ డీఎల్పీవో జి.సంపతకుమారి అన్నారు. గ్రామాల్లో ఇళ్ల పన్ను, ఇంటి యజమాని, ఇళ్లకు సంబంధించిన వివరాలను స్వర్ణ పంచాయతీ కార్యక్రమం కింద ఆన్‌లైన్ చేసే పనిని పంచాయతీ సిబ్బంది చేపట్టారు. శుక్రవారం బాపులపాడు మండలంలోని అన్ని పంచాయతీల్లో నిర్వహిస్తున్న పనివిధానాన్ని బాపులపాడు ఈవోపీఆర్డీ కార్యాలయం నుంచి డీఎల్పీవో సమీక్షించారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మాట్లాడుతూ, పంచాయతీ నిర్వహించే పన్నుల విధానం ఇక నుంచి పారదర్శకంగా ఉండ బోతుందని చెప్పారు. స్వర్ణ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి అసెస్మెంట్‌కు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు. దీనిని ప్రజలు కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి అసెస్మెంట్‌లో ఇళ్ల పన్ను, స్థలం సర్వే నెంబరు. ఆ స్థలం కొలతలతో పాటు యజమాని రేషన్ కార్డు, ఆధార్ కార్డు, సెల్ నెంబర్‌ను కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. డెటా ఎంట్రీ మీద పంచాయతీ సిబ్బందికి ఇటీవల పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. డెటా ఎంట్రీ పూర్తి చేయడానికి ఈ నెలాఖరు వరకు సమయం ఇచ్చినట్లు తెలిపారు. ఆలోగా డేటా ఎంట్రీని పూర్తిచేయాలని సచివాలయం సిబ్బంది, కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ లక్ష్మణరావు పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి చైర్‌పర్సన్ జయదేవ్

ఉయ్యూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మెరుగైన సేవలందించాలని ప్రభుత్వ వైద్యశాల ఇన్‌చార్జి చైర్‌పర్సన్ మండవ జయదేవ్ అన్నారు. వైద్యశాల పాలక వర్గ సమావేశం ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. వైద్యశాలలో ప్రస్తుత పరిస్థితి, కనీస సౌకర్యాలు తదితర అంశాలను సూపరింటెండెంట్ మురళీ. వైద్యులు, ఇతర సిబ్బంది నుంచి తెలుసుకుని నివేదిక తయారు చేసి సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పించాలని తీర్మానించారు. ఎంపీ డీవో శేషగిరిరావు, సభ్యులు గోపరాజు వినయ్, బి.మాణిక్యం పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

» 3 BHK & 4 BHK LUXURIOUS EAST & WEST FACING FLATS (4272 Sq.ft) with 2 CAR PARKING, 2 FLATS PER FLOOR. AT TADEPALLI. ✆ 92464 95388
AJB -348

» విజయవాడ, అయోధ్యనగర్‌లో New 3 BHK (1450 S.ft) ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. 2nd, 4th & 5th ఫ్లోర్స్. 9559010777, 8008875721
AJB - 4713

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-225655

PLOT FOR SALE

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ., బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ఫ్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ఫ్లాట్స్. సంప్ర. 93985 76997.
AJB -110

WANTED

» ఉద్యోగ అవకాశాలు : ఎలక్ట్రికల్ పని తెలిసి అనుభవం లేకపోయినా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కానూరులో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. సంప్ర. సెల్ : 89858 11818
AJB - 194367

» సూపర్‌వైజర్‌గా విజయవాడలో పని చేయుటకు 10th లేదా ITI చదివిన యువకులు కావలెను. ఆసక్తి గలవారు సంప్ర:99418 40999, 99418 30999
AJB -194346

» విజయవాడ, ఆటోనగర్‌లో, ఫుడ్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసులో పనిచేయుటకు 10th చదివి 2 వీలర్ లైసెన్స్ కల్గిన డెలివరి బాయ్స్ కావలెను. 98487 08484
AJB - 4712

» విజయవాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు మగ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం., 8 గం. డ్యూటీ, వయస్సు: 20–50 సం., మంచి జీతం. సంప్ర:63002 05484, 73828 96676
AJB -656

LAND FOR SALE

» NH 65, ఆనుకొని కొనతనపాడు గ్రామం, దావులూరు టోల్ గేట్ సమీపంలో ఫ్లాట్స్ & కమర్షియల్‌కి ఉపయోగించే 1.1 ఎకరం అమ్మకానికి కలదు. ✆ 90597 85978, 86393 51354
AJB - 194371

TO-LET COMMERCIAL

» సూరంపల్లి - నూజివీడు రోడ్డులో ALEAP ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 8,400 S.Ft. 3 ఫ్లోర్స్ బిల్డింగ్ కమర్షియల్ లిఫ్ట్‌తో గోడౌన్స్‌కు అద్దెకు సంప్ర. 94401 74206, 98854 61108
AJB - 194342

» గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ ప్రక్కన, హైదరాబాద్ నేషనల్ హైవేకు దగ్గర, 380 చ.గలో నిర్మించిన గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్, పెంట్ హౌస్ గల 3300 చ.అ.ల బిల్డింగ్ ఆఫీస్, గోడౌన్, రెసిడెన్సీలకు ఫ్లోర్ వైజు అద్దెకు ఇవ్వబడును ✆ 92464 77569
AJB -194298

REAL ESTATE

» బందరు రోడ్డుకి అతి దగ్గరలో కంకిపాడు జోన్‌లో "హరివిల్లు" వారి మెగా ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్‌లో థీమ్ పార్క్, క్లబ్ హౌస్, CC రోడ్స్ తో విల్లాస్ & విల్లాప్లాట్స్ కలవు. సంప్ర: ✆ 99633 28823
AJB -194294

» రిషి కన్సల్టెన్సీ : మా వద్ద ఇల్లు, ఇళ్ళ స్థలములు, అపార్ట్‌మెంట్స్ అందుబాటు ధరల్లో అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించగలరు. సెల్ : 73969 11007
AJB - 194284

» గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ఫ్లాట్స్ & UDA అప్రూవ్ ఫ్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. సంప్ర: 9848986831.
AJG-246

TO - LET

» VJA ఏలూరు రోడ్, కొత్త వంతెన సెంటర్ దుర్గా అగ్రహారం కాట్రగడ్డవారి వీధిలో D.No. 30-13/1 - 14లో 3 B/R ఇండిపెండెంట్ హౌస్ 1st ఫ్లోర్ A/C లు, గీజర్స్‌తో అద్దెకు. 94409 93388.
AJB - 4669

BUSINESS OFFER

» నిత్యం రద్దీగా ఉండే విజయవాడ, రాజీవ్ గాంధీ పార్క్‌లో ఫుడ్ స్టాల్స్ & షాప్స్ బిజినెస్ కొరకు సంప్రదించండి. 903 007 1111, 961 837 1111
AJB-194343

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
: 99854 09286, పటమట, పెనమలూరు : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234


రేపు భోగరాజు పట్టాభి సీతారామయ్య 140వ జయంతి

పట్టాభి స్మారక భవనం సాకారమయ్యేనా!

స్వాతంత్ర్య సమర యోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్యకు ముందు చూపుగల నాయకుడిగా, గాంధీజీ సన్నిహితుడుగా పేరుంది. మధ్యప్రదేశ్ మాజీ గవర్నర్‌గానూ పనిచేశారాయన. రాష్ట్రంలో పలు బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థలను నెలకొల్పి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అంతటి మహనీయుడికి ప్రభుత్వాలు సముచిత గౌరవం ఇస్తున్నాయా అంటే లేదనే అంటున్నారు ఆయన అభిమానులు. పట్టాభి స్మారక భవన నిర్మాణానికి వైసీపీ అడ్డు తగిలిందని, కూటమి ప్రభుత్వమైనా భవనాన్ని నిర్మిస్తే ఆయనను గౌరవించినట్టవుతుందని వారు అంటున్నారు.

భవన నిర్మాణానికి అడ్డుతగిలిన వైసీపీ

- స్మారక భవనం నిర్మించాలి
- పట్టాభి పేరుతో అవార్డులివ్వాలి
- కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్న అభిమానులు





భోగరాజు పట్టాభి సీతారామయ్య(ఫైల్), మచిలీపట్నం పోర్టు రోడ్డులోని పట్టాభి నివాసం(ఆదివారం జయంతి వేడుకలు నిర్వహించేది ఇక్కడే)

(మచిలీపట్నం టౌన్, ఆంధ్రజ్యోతి): భోగరాజు పట్టాభి సీతారామయ్య 1915లో కేడీసీసీ బ్యాంకు, 1923లో ఆంధ్రాబ్యాంకు, 1927లో వడ్లమన్నాడు ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకు, 1929లో భారత లక్ష్మీబ్యాంకును స్థాపించారు. 1935లో హిందూస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్స్ కంపెనీని నెలకొల్పారు. కేడీసీసీ బ్యాంకు ఇప్పటికీ రైతులకు సేవలనందిస్తూనే ఉంది. ఆంధ్రాబ్యాంకు యూనియన్ బ్యాంకులో విలీనమయింది. దీనిపై పలువురు నిరసనలు తెలిపినా ఫలితం లేకపోయింది. ఆంధ్రాబ్యాంకు పేరు మారినప్పటికి వేలాది ఉద్యోగులు ఆ బ్యాంకులో పనిచేస్తూనే ఉన్నారు. అన్ని సమాజహిత కార్యక్రమాలు చేసిన పట్టాభి పేరిట అప్పట్లో ఆంధ్రాబ్యాంకు పట్టాభి స్మారక గ్రామీణాభివృద్ధి సంస్థను నెలకొల్పింది. పలువురు నిరుద్యోగులకు అందులో ఉపాధి అవకాశాలపై అందులో శిక్షణ ఇస్తున్నారు. మచిలీపట్నంలోని ఆంధ్రాబ్యాంకు ఫౌండర్స్ బ్రాంచ్‌పైన పట్టాభి పేరుతో లైబ్రరీని స్థాపించారు. పట్టాభి పేరుతో మచిలీపట్నంలో స్మారక భవనం నిర్మాణం కోసం ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రభుత్వం నుంచి రెండెకరాల స్థలాన్ని కేటాయించేలా కృషి చేశారు. యూనియన్ బ్యాంకు నుంచి రూ. 40 కోట్లు భవన నిర్మాణానికి మంజూరు చేయించారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో భవనం నిర్మించుకునేందుకు వైసీపీ నాయకులు అడ్డుతగిలారు. మచిలీపట్నం మునిసిపాలిటీ ఇప్పటికీ భవన నిర్మాణానికి ఎన్వోసీ ఇవ్వలేదు.దీంతో యూనియన్ బ్యాంకు విడుదల చేసిన రూ.40 కోట్లు వెనక్కి వెళ్లాయి. దీనిపై పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ పేరుతో అనేక నిరసనలు జరిగాయి. పట్టాభి సీతారామయ్యకు సముచిత స్థానం కల్పించేందుకు వైసీపీ నాయకులు సహకరించలేదన్న విమర్శ ఇప్పటికీ ఉంది. భవనాన్ని నిర్మించాలని, పట్టాభి సీతారామయ్య పేరుతో వివిధ రంగాల్లోని ప్రముఖులకు అవార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన అభిమానులు కోరుతున్నారు.

పట్టాభి నివసించిన భవనంలో జయంతి నిర్వహిస్తున్నాం

మచిలీపట్నం పోర్టురోడ్డులో పట్టాభి సీతారామయ్య నివసించిన ఇల్లు ఇప్పటికీ చెక్కు చెదరలేదు. నివాసాన్ని అభివృద్ధి పరిచి అక్కడ వివిధ కార్యక్రమాలు చేపట్టాం. ఆ ఇంటిని పట్టాభి స్మారక భవనంగా గాంధీ కస్తూరిబా సేవా సంఘం తీర్చిదిద్దుతోంది. ఆ భవనంలో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పట్టాభి 140వ జయంతిని పట్టాభి నివసించిన భవనంలోనే ఆదివారం నిర్వహిస్తున్నాం. పూర్వ ఆంధ్రా బ్యాంకు 102వ వ్యవస్థాపక దినోత్సవాన్ని, ఆంధ్రాబ్యాంకు రిటైర్డు ఉద్యోగులు, పట్టాభి మెమోరియల్ ట్రస్టు నిర్వహిస్తోంది. పట్టాభి ఆశయాలను నెరవేర్చేందుకు అందరూ కృషి చేయాలి.

- సింగరాజు గోవర్ధన్, కార్యదర్శి, గాంధీ కస్తూరిబా సేవా సంఘం

భవనం నిర్మిస్తేనే నిజమైన నివాళి



భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనాన్ని నిర్మించేందుకు వైసీపీ హయాంలో జగన్ రెండెకరాలు మంజూరు చేశారు. స్మారక భవన నిర్మాణానికి ఎంపీ వల్లభనేని బాలశౌరి యూనియన్ బ్యాంకు నుంచి రూ. 40 కోట్ల నిధులు తీసుకు వచ్చారు. అయితే వైసీపీ నాయకులు అడ్డు తగలడంతో ఆ భవన నిర్మాణం ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చింది. ఇప్పుడైనా భవన నిర్మాణానికి కావలసిన స్థలం, నిధులు తీసుకురావాలి. అప్పుడే ఆయనకు నిజమైన నివాళి.

- పి.వి. ఫణికుమార్, పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ ప్రతినిధి

మర్యాదపూర్వక కలయిక



తన కార్యాలయానికి వచ్చిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును సత్కరిస్తున్న ఎంపీ కేశినేని చిన్ని

వన్‌టౌన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)ను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అప్పలనాయుడుకు చిన్ని సాదర స్వాగతం పలికారు. సత్కరించి వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో లేవనెత్తాల్సిన అంశాలు, కేంద్రం నుంచి రాష్ట్రానికి తేవాల్సిన నిధులపైన చర్చించుకున్నారు.

బూడిద సమస్య పరిష్కరించాలి

- ఎంపీ కేశినేని చిన్నికి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు ఉద్యోగుల వినతి

వన్‌టౌన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కొండపల్లిలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ నుంచి విడుదలయ్యే బూడిద కారణంగా తాగునీరు, గాలి కలుషితమై అనారోగ్యాలకు గురవుతున్నామని, సమస్యకు పరిష్కారం చూపాలని గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు ఉద్యోగులు, కాలనీవాసులు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కు విన్నవించారు. గురునానక్ కాలనీలోని కార్యాలయంలో ఎంపీని వారంతా కలిశారు. వర్క్‌షాపు కాలనీలో నివాసం ఉంటున్న 500 కుటుంబాలతో పాటు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ దృష్టికి తెచ్చారు. థర్మల్ పవర్‌స్టేషన్ నుంచి బూడిద విరజిమ్మకుండా ఏర్పాటు చేసిన ఫిల్టర్లు పనిచేయటం లేదని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వినోద్, సెక్రటరీ కె.రాజకుమార్, కార్యవర్గ సభ్యులు తెలిపారు. సమస్య తన దృష్టిలో ఉందని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయని, నిధులు వచ్చిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీ తెలిపారు. గత ప్రభుత్వం థర్మల్ పవర్ స్టేషన్ నిర్వహణకు రూపాయి కూడా విడుదల చేయలేదని, దీంతో ఇబ్బందులు వచ్చాయని ఎంపీ తెలిపారు. రెండు నెలల్లో సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ ప్రెసిడెంట్ ఎల్ఆర్‌కే ప్రసాద్, బ్రాంచి చైర్మన్ డి.ఎల్.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

సరుకు రవాణాలో విజయవాడ డివిజన్ ముందంజ

రైల్వేస్టేషన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సరుకు రవాణాలో విజయవాడ రైల్వే డివిజన్ ముందంజలో ఉందని డివిజన్ సీనియర్ డీసీఎం రాంబాబు అన్నారు. విజయవాడలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సరుకు రవాణా, కస్టమర్ల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్, డివిజనల్ ఏడీఆర్ఎం శ్రీనివాసరావు కొండా, బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు. లోడింగ్ అంచనాలు, ఆదాయం, సరఫరాలో ఇబ్బందులును డీసీఎం చర్చించారు. సరుకు రవాణా సంస్థల అధికారులను ఆయన స్వాగతించారు. 2023-2024లో అద్భుతమైన సహకారం అందించినందుకు అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించినందుకు ఎగ్జిక్యూటివ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో విజయవాడ డివిజన్ ఎన్నడూ లేనివిధంగా అత్యధిక సరుకు రవాణా ఆదాయాన్ని సాధించిందని తెలిపారు. డివిజన్ అంతటా సరుకు రవాణాకు ఉన్న అడ్డంకులను తగ్గించేందుకు సమన్వయం, టీమ్ ప్లానింగ్, మౌలిక సదుపాయాల కల్పనల వల్ల ఈ ఘనత సాధ్యమైందన్నారు. భారతీయ రైల్వేలో ఉన్న లైట్ ఎకో సిస్టమ్‌ను సరళీకరించారన్నారు. కస్టమర్ల సహకారంతో ఈ ఏడాది చివరినాటికి 40 మిలియన్ల టన్నుల సరుకు రవాణా లోడింగ్ మార్క్‌ను చేరతామన్నారు. అనంతరం సరుకు రవాణా పరిశ్రమల ఎగ్జిక్యూటివ్‌ల ముఖాముఖిలో డీఆర్ఎం, అధికారులు పాల్గొన్నారు. వ్యాగన్లను కేసులవారీగా పెంచటానికి కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. లోడింగ్ స్టేషన్లలో క్షేత్రస్థాయిలో సమస్యలు, గూడ్స్ షెడ్లలో సౌకర్యాల పునరుద్ధరణకు పూర్తిస్థాయి సహకారం అందిస్తామని డీఆర్ఎం హామీ ఇచ్చారు. అధికారులు నరేంద్రవర్మ, ఎ.సంజయ్, వై.సందీప్, ఆలీఖాన్, శైలేష్‌కుమార్ సింగ్, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తాడి-దువ్వాడ మధ్య పలు రైళ్ల రద్దు

రైల్వేస్టేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): విజయవాడ డివిజన్ పరిధిలో ఆటోమెటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్ నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా తాడి-దువ్వాడ సెక్షన్ల మధ్య పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ డివిజన్ పీఆర్వో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25న విశాఖపట్నం-విజయవాడ, కాకినాడ పోర్టు-విశాఖపట్నం, గుంటూరు-విశాఖపట్నం, రాజమండ్రి-విశాఖపట్నం అప్ అండ్ డౌన్ రైళ్లను రద్దు చేసినట్లు తెలిపారు.

26న కార్మిక, కర్షక ప్రదర్శన

- జయప్రదం చేయాలని ముఠాకార్మికులకు సీఐటీయూ పిలుపు

చిట్టినగర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పాత గవర్నమెంటు ఆస్పత్రి నుంచి ఈనెల 26న నిర్వహించే రైతులు, కార్మికుల ప్రదర్శనను జయప్రదం చేయాలని ముఠా కార్మికులకు సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సీహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తపేట ఎంహెచ్ శ్రామిక భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్‌ల పేరిట కార్మికుల హక్కులను హరిస్తోందని, యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. రైతులను భూముల నుంచి గెంటేసి కార్పొరేట్ కంపెనీల వ్యవసాయానికి అనుకూల విధానాలు కల్పిస్తోందన్నారు. రైతులకు ఇచ్చే అన్ని రకాల రాయితీలను రద్దు చేస్తోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మోదీకి అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రస్తుతం కరెంటు స్మార్ట్‌మీటర్లు బిగింపు ట్రూ అప్ చార్జీల పేరిట రూ.32వేల కోట్ల భారాన్ని ప్రజలపైన మోపుతోందన్నారు.

27న రగ్బీ జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణాజిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27న ఉదయం 9 గంటలకు నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మినీ సబ్ జూనియర్స్(అండర్-12) బాల, బాలికల జిల్లా రగ్బీ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి ఎన్.చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. 2012 జనవరి 1, 2014 డిసెంబరు 31 మధ్య జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన జట్లను డిసెంబరు 1వ తేదీ నుంచి కావలిలో నిర్వహించే రాష్ట్ర పోటీలకు పంపుతామని తెలిపారు.

మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో ఐఆర్‌సీటీసీ రైల్ నీర్ బాట్లింగ్ ప్లాంట్ తాజాగా అందుబాటులోకి వచ్చింది. నవంబరు 7న అధికారికంగా ట్రయల్ రన్ నిర్వహించగా అది విజయవంతం కావడంతో ఆరోజు నుంచే ప్లాంట్‌లో అధికారికంగా ఉత్పత్తిని ప్రారంభించారు. దశాబ్దకాలంగా ఎదురు చూపులకే పరిమితమైన రైల్ నీర్ బాట్లింగ్ ప్లాంట్ ఎట్టకేలకు ప్రారంభమవడంతో స్టేషన్లలో రైలు ప్రయాణికులకు తక్కువ ధరకే స్వచ్ఛమైన మంచినీటి బాటిళ్లు అందుబాటులోకి వచ్చాయి.



ఇక చవకగా..స్వచ్ఛమైన రైల్ నీర్

మల్లవల్లిలో రైల్ నీర్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చింది. ప్లాంట్ ప్రారంభించడం కోసం ఏడాదిగా ఎంతో శ్రమించాం. ఇన్నాళ్లూ మంచినీటి బాటిళ్లను దిగుమతి చేసుకున్నాం. ఇక నుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తాం. స్వచ్ఛమైన నీటిని అందిస్తాం. నీటి నాణ్యతలో రాజీపడం. ల్యాబ్‌లో రోజూ నీటి శాంపిల్స్ తీసుకుని పరీక్ష చేయిస్తాం. మా బయాలజిస్టు ఒకరు అక్కడ ఉంటారు.

- రాజీ, ఐఆర్‌సీటీసీ మేనేజర్, విజయవాడ



వాటర్ బాటిళ్లను వ్యానులోకి ఎక్కిస్తున్న సిబ్బంది

ఎట్టకేలకు ప్రారంభం!

మల్లవల్లి ఐఆర్‌సీటీసీ రైల్ నీర్ బాట్లింగ్ ప్లాంట్‌లో ఉత్పత్తికి శ్రీకారం

- నవంబరు 7న ట్రయల్ రన్..విజయవంతం కావడంతో అదేరోజు నుంచి బాటిళ్ల ఉత్పత్తి
- దశాబ్దం కిందటే కేంద్ర బడ్జెట్‌లో ప్లాంట్ కేటాయింపు
- రూ.7 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు
- రోజుకు 72 వేల మంచినీటి బాటిళ్ల ఉత్పత్తి
- సికింద్రాబాద్ నుంచి రాజమండ్రి వరకు సరఫరా

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/హనుమాన్‌జంక్షన్ రూరల్): స్పెషల్ ఎకనమిక్ జోన్(సెజ్) కింద ఏర్పడిన మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్(ఐపీ)లో భూములు తక్కువ ధరకు లభించడంతో ఐఆర్‌సీటీసీ రైల్ నీర్ బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్నారు. బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు గతంలో గుణ్‌రాజ్ అనే సంస్థ పనులు దక్కించుకున్నప్పటికీ ఆ సంస్థ దీని పనులు చేపట్టడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని కనబరిచింది. పదేళ్ల కిందటే ఈ ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరిపినా దీన్ని ఏర్పాటు చేయటంలో అంతులేని తాత్సారం నడిచింది. గత అర్థ సంవత్సర కాలంగా ఈ ప్రాజెక్టును ఐఆర్‌సీటీసీ అధికారులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దీనిపై శ్రద్ధ పెట్టారు. దీంతో అందుబాటులోకి రాగలిగింది. గుణ్‌రాజ్ సంస్థను వదిలించుకోవటానికి చాలా సమయం పట్టింది. ఆ సంస్థను చట్టబద్ధంగా వదిలించుకున్న తర్వాత 'మెహాయ్ ఆక్వా' సంస్థకు అప్పగించారు. మెహాయ్ ఆక్వా సంస్థ రంగంలోకి దిగాక పనులు ఊపందుకున్నాయి. ఐఆర్‌సీటీసీ అధికారుల పర్యవేక్షణలో మెహాయ్ ఆక్వా సంస్థ పనులను వేగవంతంగా చేపట్టింది. దీంతో బాట్లింగ్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చింది. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో కొన్ని దశాబ్దాలుగా రైల్ నీర్ బాటిళ్లను దిగుమతి చేసుకోవాల్సి వచ్చేది. ఇక నుంచి దిగుమతి చేసుకునే సమస్య లేకుండా పోయింది. విజయవాడ నుంచే ఎగుమతి చేయొచ్చు. మల్లవల్లిలోని ప్లాంట్ ద్వారా తెలంగాణలోని సికింద్రాబాద్ వరకు, మన రాష్ట్రంలో ఒంగోలు, నెల్లూరు, గుంటూరు, ఖాజీపేట, గూడూరు, రాజమండ్రి వరకు రైల్‌నీర్ బాటిళ్లను ఎగుమతి చేయొచ్చు. రైల్ నీర్ బాట్లింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయటానికి ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం సర్వీసు (ఐఆర్‌సీటీసీ) వారు రూ.7 కోట్ల ఖర్చు చేసింది. ప్లాంట్ నిర్మాణ, నిర్వహణ పనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించినా పర్యవేక్షణ మాత్రం ఐఆర్‌సీటీసీదే ఉంటుంది. ఐఆర్‌సీటీసీ పర్యవేక్షణలోనే ఈ ప్లాంట్ పనిచేస్తుంది. ప్లాంట్‌లో రక్షిత మంచినీటిని అందించేందుకు ల్యాబొరేటరీని ఏర్పాటు చేశారు. ఐఆర్‌సీటీసీ తరఫున ఒక బయాలజిస్టు ఈ ప్లాంట్‌లో పనిచేస్తారు. రోజూ ల్యాబ్‌లో మంచినీటిని పరీక్షిస్తారు.

రూ.15కే వాటర్ బాటిల్

మల్లవల్లి బాట్లింగ్ ప్లాంట్‌లో రోజూ 6 వేల కేసుల రైల్ నీర్ బాటిళ్లను ఉత్పత్తి చేస్తారు. లీటరు పరిమాణంతో కూడిన వాటర్ బాటిళ్లను ప్రస్తుతం ఉత్పత్తి చేస్తున్నారు. ఒక కేసులో 12 చొప్పున వాటర్ బాటిళ్లు ఉంటాయి. అంటే రోజుకు 72 వేల బాటిళ్లను ఉత్పత్తి చేస్తారు. నెలకు 21.60 లక్షలు, సంవత్సరానికి 2.59 కోట్ల బాటిళ్లను ఉత్పత్తి చేయనున్నారు. మెహాయ్ ఆక్వా సంస్థ ఇక్కడి నుంచి బాటిళ్లను సరఫరా చేయటానికి అధీకృత ప్రైవేటు వ్యక్తులకు అప్పగించింది. వీరు సికింద్రాబాద్, ఒంగోలు, నెల్లూరు, గుంటూరు, ఖాజీపేట, గూడూరు, రాజమండ్రి రైల్వేస్టేషన్లకు సరఫరా చేస్తారు. రైల్వేస్టేషన్లలో రైల్ నీర్ బాటిళ్లను తక్కువ ధరకు అంటే రూ.15కే విక్రయించనున్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

- అధికారులకు సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ ఆదేశం



అధికారులకు ఆదేశాలిస్తున్న సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్

కృష్ణలంక, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): 'రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీలు గ్రీవెన్స్ డే ద్వారా విన్నవించిన సమస్యలపై అలసత్వం వహించకుండా అధికారులు ఆ రోజే పరిష్కరించాలని సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. శుక్ర వారం తుళ్లూరు సీఆర్‌డీఏ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ప్రవీణ్‌చంద్ సూచించారు. అమరావతిలో భూమి వ్యవహారాలపై-61, ప్రణాళికా విభాగం-2, అకౌంట్స్ అండ్ ఫైనాన్స్-1, డెవలప్‌మెంట్ ప్రమోషన్స్-5 సమస్యలు వచ్చాయని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.స్వర్ణమేరి, బి.సాయి శ్రీనివాసనాయక్, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరక్టర్ జి.పి.రామకృష్ణన్, డీసీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

టూరిజం పాలసీ భేష్

- ఏపీ అడ్వెంచర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తరుణ్ కాకాని

విజయవాడ స్పోర్ట్స్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆమోదించిన టూరిజం పాలసీ భేషుగ్గా ఉందని, పెట్టుబడుదారులకు మరింత ఊతమిచ్చేలా ఉందని ఆంధ్రప్రదేశ్ అడ్వెంచర్ అసోసియేషన్ అధ్యక్షుడు, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో డాక్టర్ తరుణ్ కాకాని పేర్కొన్నారు. సూక్ష్మ పెట్టుబడిదారులకు రూ.25 లక్షలు, 10 కోట్లకు రూ.కోటి, రూ.50 కోట్లకు రూ.7.50 కోట్ల సబ్సిడీలను ఇస్తుందని ఆయన తెలిపారు. జీఎస్టీ రాయితీలు, ఇతర రాయితీలతో, ఉద్యోగాలు కల్పించే సంస్థలకు ప్రభుత్వం పలు రాయితీలను ఇవ్వడానికి ముందుకు రావడం చాలా మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.



కిటకిటాలడుతున్న క్యూలైన్లు

దుర్గగుడిలో భక్తుల రద్దీ

వన్‌టౌన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం శుక్రవారం కావడంతో దుర్గామల్లేశ్వర దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. వేకువజామునుంచే భక్తులు క్యూలలో అమ్మవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. అమ్మవారి సుప్రభాతం అనంతరం దేవస్థానం అధికారులు అమ్మవారి దర్శనానికి అనుమతి ఇచ్చారు. ఉచిత, టికెట్ క్యూలు రద్దీగా కనిపించాయి. భక్తుల రద్దీని పురస్కరించుకుని ఈవో కేఎస్ రామారావు ఆధ్వర్యంలో అధికారులు అమ్మవారి దర్శనం శీఘ్రంగా అయ్యేందుకు చర్యలు తీసుకున్నారు. భక్తులు ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు. కొంతమంది పొంగళ్లు వండి నైవేద్యం సమర్పించారు.

ఫల, పుష్ప ప్రదర్శన ప్రారంభం



ప్రదర్శనను ప్రారంభిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

మొగల్రాజపురం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): వాతావరణ కాలుష్య నియంత్రణకు మొక్కలు పెంచడం ఒక్కటే మార్గమని ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, నగరపాలక సంస్థ, అర్బన్ గ్రీనరీ, ఉద్యానశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 25 వరకు సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో నిర్వహించే ఫల, పుష్ప ప్రదర్శనను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో గులాబీలు, చామంతులు, వివిధ రకాల పూలు, పండ్లమొక్కలు, అలంకరణ మొక్కలు, ఇండోర్, అవుట్ డోర్‌లో పెంచుకునే మొక్కలు అందుబాటులో ఉంచామని రోజ్ సొసైటీ అధ్యక్షురాలు ఎస్.ఉషారాణి తెలిపారు. కార్యక్రమంలో శారదా కళాశాలల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు, రోజ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ

- ఎన్ఎంయూఏ నిర్ణయం

బస్‌స్టేషన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రజా రవాణా సంస్థలో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రస్థాయిలో మహిళా కమిటీని ఏర్పాటు చేసేందుకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్(ఎన్ఎంయూఏ) నిర్ణయించింది. విజయవాడలోని యూనియన్ కార్యాలయంలో శుక్రవారం నాలుగు జోన్ల కమిటీలు, 26జిల్లాల కమిటీలు, నాన్ ఆపరేషన్ డివిజనల్ కమిటీల ప్రతినిధుల రాష్ట్రస్థాయి మహిళా సమావేశం నిర్వహించారు. 'మహిళా ఉద్యోగుల సాదకబాధకాలు, విధి నిర్వహణలో ఇబ్బందులు, ప్రభుత్వపరంగా రావాల్సిన సౌలభ్యాలు, సౌకర్యాలు, అన్ని కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యంపై చర్చించి తీర్మానాలు చేశారు. ఎండీకి, మహిళా సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. మహిళా ఉద్యోగులకు శిశు సంరక్షణ సెలవు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంపైనా వినతి పత్రం ఇవ్వాలని తీర్మానించారు. రాష్ట్రస్థాయిలో మహిళా సదస్సు ఏర్పాటు చేసి మహిళా మంత్రులను, ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆహ్వానించాలని నిర్ణయించారు. మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సుజాతమ్మ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, కార్యదర్శి పురుషోత్తమనాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ జేఏసీ నుంచి తాము పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఎన్ఎంయూఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీవీ రమణారెడ్డి, వై.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరాజు, కోశాధికారి పి.వి.మోహన్, మహిళా నాయకులు పద్మ, భద్రావతి హాజరయ్యారు.

చంద్రబాబు నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

రైతులకు మేలు చేసేలా పనిచేస్తా: ఏపీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు

వన్‌టౌన్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): 'ఇరవై నాలుగేళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు అందుకున్నా, కష్టాలు చూశా. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. రైతులకు మేలు చేసేలా పనిచేస్తా. గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేస్తా. ఏపీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌ను మరింత అభివృద్ధి చేస్తా.' అని రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కల్యాణమండపంలో ఏపీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయన పదవీ బాధ్యతలు తీసుకున్నారు. పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేయాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా గుడివాడలో టీడీపీ జెండా ఎగురవేయటంలో రావి చేసిన కృషి మరువలేనిదని మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. రైతులకు మేలు చేసేలా పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచించారు. టీడీపీకి రావి కుటుంబం చేసిన సేవ ఎనలేనిదని టీడీపీ జాతీయ కార్యదర్శి వర్ల రామయ్య అన్నారు. రావి వెంకటేశ్వరరావును పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఎంపీలు కేశినేని చిన్ని, వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, మండలి బుద్ధప్రసాద్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు వంగవీటి రాధాకృష్ణ, బూరగడ్డ వేదవ్యాస్, సామినేని ఉదయభాను, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, నాగుల్‌మీరా, బీజేపీ నాయకుడు దావులూరి సురేంద్రబాబు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 119, 130
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.585

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

పామర్రు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : సక్రమంగా రేషన్ పంపిణీ చేయాల్సిన బాధ్యత సంబంధిత డీలర్లుదేనని తహసీల్దార్ జి.రవి కాంత్ అన్నారు. మండలంలోని రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల ఆప రేటర్లతో రేషన్ పంపిణీపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. వినియోగ దారుల వేలి ముద్రలు పడని వారి వివరాలను పౌరసరఫరాలశాఖ అధికా రుల దృష్టికి తీసుకురావాలన్నారు. పౌరసరఫరాల శాఖ డీటీ బండ్రెడ్డి రంగారావు, ఆర్ఐఎ.రాము, పలు గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రవికాంత్

పొంచిఉన్న ప్రమాదం!

- కోతకు గురైన కల్లవారిపాలెం కేఈబీ కెనాల్ కొత్త వంతెన అప్రోచ్ రోడ్డు
- వర్షాలకు మట్టి కరిగిపోయి కుంగిన కాంక్రీటు శ్లాబు
- ద్విచక్ర వాహనాలకే పరిమితమైన వంతెన
- పట్టించుకోని అధికారులు
- భయపడుతున్న గ్రామస్థులు



అప్రోచ్‌రోడ్డు కోతకు గురై ఏర్పడిన అగాధం

(తోట్లవల్లూరు - ఆంధ్రజ్యోతి)

చాగంటిపాడు శివారు కల్లంవారిపాలెం కేఈబీ కెనాల్ కొత్త వంతెన అప్రోచ్ రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. వర్షాలకు అప్రోచ్‌రోడ్డు మట్టి కరిగిపోయి కాలువలోకి జారిపోవటంతో అగాధం ఏర్పడింది. కాంక్రీటుశ్లాబు కూడా కుంగింది. 2012లో కృష్ణాడెల్టా ఆధునీకరణలో భాగంగా కల్లంవారిపాలెం వద్ద కేఈబీ కెనాల్‌పై వంతెన నిర్మించారు. అప్రోచ్ రోడ్డు రిటైనింగ్‌వాల్ పక్కగా వర్షం నీటికి మట్టి కరిగిపోయిందని గ్రామస్తులు చెపుతున్నారు. కరకట్ట మీద నుంచి గ్రామంలోకి వచ్చే వాహనాలకు అగాధం ప్రమాదకరంగా పరిణమించిందని రైతులు తెలిపారు. దీంతో వంతెనపై రాళ్ళు ఏర్పాటు చేశారు. వంతెన ద్విచక్ర వాహనాలకే పరిమితమయింది. కాలం చెల్లిందనుకున్న పాత వంతెనపైగా వాహనాలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొద్ది రోజుల్లో చెరకు సీజన్ ప్రారంభం కానుందని, చెరకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు రాకపోకలు సాగించేందుకు కొత్త వంతెనపై ఏర్పడిన అగాధాన్ని పూడ్చి వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వంతెనకు మరమ్మతులు చేయాలి



కొత్త వంతెన అప్రోచ్‌రోడ్డు సెప్టెంబరులో భారీ వర్షాలకు పాడైపోయింది. మట్టి కరిగి కాలువలోకి వెళ్ల టంతో పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. చెరకు సీజన్ ప్రారంభం కానుండటంతో అధికారులు వంతెనకు మరమ్మతులు చేయాలి.

\- కల్లం వంశీకృష్ణారెడ్డి, కల్లంవారిపాలెం



విజేతలను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ శివశంకర్

త్రివేణి విద్యార్థుల ప్రతిభ

గుడివాడ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయ వారోత్సవాల్లో షాగులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహించిన పోటీల్లో త్రివేణి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 22 మంది బహుమతులు సాధించారు. విజేతలను పాఠశాల డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్న ప్రతి పోటీల్లో విజయం సాధిస్తున్నారన్నారు. విద్యార్థులను ఆయన అభినందించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న లయన్స్ ప్రతినిధులు

వృద్ధులకు అన్నదానం

గుడ్లవల్లేరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో శుక్రవారం పేద వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. లయన్స్ సభ్యులు నర్రా గంగాధరరావు (వెస్టిండీస్) జన్మదినం సందర్భంగాఅన్నదానం నిర్వహించారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.శశికళ, మేరుగు పెరుమాళ్లు, జంగం మోహనరావు, సూరపనేని పరంధామయ్య, వల్లభనేని రవీంద్ర, కొసరాజు బాపయ్య చౌదరి, పోలవరపు వెంకటరావు, వైపిసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల యాజమాన్యాలతో సమీక్షిస్తున్న ఎంఈవో పద్మవాణి

అపార్ అనుసంధానం త్వరగా పూర్తి చేయాలి

పామర్రు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల ఆపార్ అనుసంధానం త్వరితగతిన పూర్తి చేసేలా యాజమాన్యాలు దృష్టి సారించాలని ఎంఈవో గుమ్మడి పద్మవాణి అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్‌విద్యా సంస్థల యాజమాన్యాలతో శుక్రవారం అపార్ నమోదుపై సమీక్షించారు. అన్ని రికార్డులు, జనన సర్టిఫికెట్, ఆపార్ కార్డులో విద్యార్థి పేరు ఒకేలా ఉండేలా అనుసంధానం చేసుకోవాల్సిందిగా తల్లిదండ్రులకు వివరించాలన్నారు. పామర్రు పరిధిలో 80శాతం మాత్రమే అపార్ అనుసంధానం జరిగిందన్నారు. మిగిలిన నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె ఆదేశించారు.

భార్య కన్పించడం లేదని ఫిర్యాదు

గుడివాడ రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : భార్య జ్యోతి (29) కనపడటం లేదని మల్లాయిపాలెం పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీకి చెందిన మల్లాల వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చంటి బాబు తెలిపారు. జ్యోతి ఈ నెల 15వ తేదీన చర్చికి వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నాట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంటిబాబు తెలిపారు.

శునకం తెచ్చిన తంటా!

గుడివాడ రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కుక్క విషయమై టిడ్కో కాలనీలో రెండు కుటుంబాలు ఘర్షణ పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లు ఎస్సై చంటి బాబు తెలిపారు. కలపటపు తిరుపతి రావు - సత్యం కుటుంబాలు కుక్క విషయంలో ఘర్షణ పడ్డారు. పర్పర్సర దాడిలో గాయాలయ్యాయని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంటిబాబు తెలిపారు.

హెచ్ఎం స్వర్ణవాహినికి సత్కారం

పామర్రు, నవంబరు 22 : (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తెచ్చే విధంగా ఉపాధ్యాయులు ముందుకు సాగాలని ఎమ్మెల్సీ కెలక్ష్మణరావు ఆకాంక్షించారు. అవనిగడ్డ డీగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పామర్రు మండలం జుఝవరం ఎంపీపీ పాఠశాల హెచ్ఎం దండే స్వర్ణవాహిని విజేతగా నిలిచి మూడు బంగారు, రెండు రజిత, మూడు క్యాంస పతకాలు సాధించింది. ఈ సందర్భంగా అస్సెసీ పాఠశాలలో శుక్రవారం జరిగిన యూటీఎఫ్ వేడుకల్లో స్వర్ణవాహినిని లక్ష్మణరావు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన వారిని కూడా ఆయన ఘనంగా సత్కరించారు. యూటీఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రావి ప్రమాణస్వీకారోత్సవానికి
తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

గుడివాడ రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఏపీ రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విజయవాడలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా వేలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. దొండపాడు, బొమ్ములూరు, మోటూరు, లింగవరం, బిళ్లపాడు, చౌటపల్లి తదితర గ్రామాల నుంచి వేలాది మంది కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులలో తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుకు రాష్ట్ర పదవి రావటంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, యువత రావి ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

నందివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా 42 కార్లలో భారీ ర్యాలీతో తెలుగు తమ్ముళ్ల తరలివెళ్లినట్లు మండల పార్టీ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు తెలిపారు. కష్ట కాలంలో టీడీపీని తన భుజస్కంధాలపై మోసి, పార్టీకి వెన్నుముకగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావుకు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వటం పట్ల మండల టీడీపీ నాయకులు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



గుడివాడ నుంచి తరలివెళ్తున్న తెలుగు తమ్ముళ్లు

దాళ్వాకు నీరివ్వాలి

బంటుమిల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : బంటుమిల్లి ప్రధాన కాల్వ పరిధిలో దాళ్వా సాగుకు అనుమతి ఇప్పించాలంటూ తహసీల్దార్ భరత్‌రెడ్డికి రైతు సంఘం నాయకులు అర్జీ ఇచ్చారు. బంటుమిల్లి ప్రధాన కాలవ పరిధిలో బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలు సముద్ర తీరాన్ని ఆనుకుని ఉండడం వల్ల ఉప్పు శాతం అధికంగా ఉంటుందన్నారు. 90 శాతం భూముల్లో వరి తప్ప ఏ ఇతర పంటలు పండవన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా దాళ్వా లేక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. దాళ్వా లేకపోతే నేల చౌడు బారుతుందన్నారు. . బంటుమిల్లి ప్రధాన కాల్వకు మార్చి 31 వరకు నీరు విడుదల చేస్తే దాళ్వా పంట పూర్తి అవుతుందన్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి దాళ్వా పంటకు అనుమతి ఇవ్వాలని కోరారు. రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సుజ్ఞానం జనార్దన్, అజయ్‌ఘోష్, మాజేటి శివశ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ మొక్కు తీర్చిన టీడీపీ నేతలు

ఘంటసాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు స్వీకరించి పరిపాలన కొనసాగిస్తుండటంతో వి.రుద్రవరం సర్పంచ్ వెనిగళ్ల రామకృష్ణ ప్రసాద్, ఘంటసాల టీడీపీ నేత తుమ్మల వెంకటేశ్వరరావు కోట ముత్యాలమ్మకు 108 టెంకాలు సమర్పించి మొక్కుబడిని తీర్చుకున్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, వెనిగళ్ల వెంకట జయలక్ష్మి, రావి సునీత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, అయినపూడి భాను ప్రకాష్, రావి నాగబాబు, అయ్యప్ప భక్తబృందం తదితరులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మకు 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కుతీర్చుతున్న నేతలు



రామలింగేశ్వరస్వామికి విశేష పూజలు

గుడివాడ రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం సందర్భంగా దొండపాడు గ్రామంలోని ఉమా గంగా సహిత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో తీర్థ ప్రసాద వితరణ, అన్నసమారాధన జరిగింది.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ మస్తాన్

పెదముత్తేవిలో ధాన్యం కొనుగోలు కేంద్రం

కూచిపూడి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పెదముత్తేవిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ కె.మస్తాన్ శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా సచివాలయ పరిధిలోని పెదముత్తేవి, కొండవరం గ్రామాల ఆయకట్టులోని ధాన్యాన్ని కొనుగోలు చేస్తారన్నారు. ఈ కేంద్రానికి సంచులను శనివారం సాయంత్రంలోపు అందజేస్తామని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ చెప్పారని తహసీల్దార్ తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనలకనుగుణంగా సిబ్బంది వ్యవహరిస్తారని, రైతులు వారికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఏ.విజయదుర్గ, వీఏఏ ఎం.జి.అంజలి, వీఆర్వో తిరుమలరావు, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో అన్ని రకాల సహకారం

గుడివాడ రూరల్ : ఖరీఫ్ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు రకాలుగా సహాయ సహకారాలు అందించటానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని మండల వ్యవసాయ శాఖాధికారిణి బోలెం అనంతలక్ష్మి అన్నారు. రామన్నపూడి, బిళ్లపాడు రైతు సేవా కేంద్రాలను శుక్రవారం ఆమె సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోతాములు రైతులకు అందించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మండల విస్తరణాధికారి దేవనబోయిన అనూష, డీఈవో విజయలక్ష్మి, ఇన్సూరెన్స్ ఏజెంట్ సురేష్, రైతులు పాల్గొన్నారు.



బిళ్లపాడు రైతు సేవా కేంద్రంలో సంచులను పరిశీలిస్తున్న ఏవో అనంతలక్ష్మి

స్వర్ణ పంచాయతీతో పారదర్శకత

గుడివాడ డీఎల్పీవో సంపతకుమారి

హనుమాన్‌జంక్షన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ పాలన మరింత పారదర్శకంగా నిర్వహించడానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేసిన స్వర్ణ పంచాయతీ కార్యక్రమాన్ని సచివాలయం కార్యదర్శులు వేగవంతం చేయాలని గుడివాడ డీఎల్పీవో జి.సంపతకుమారి అన్నారు. గ్రామాల్లో ఇళ్ల పన్ను, ఇంటి యజమాని, ఇళ్లకు సంబంధించిన వివరాలను స్వర్ణ పంచాయతీ కార్యక్రమం కింద ఆన్‌లైన్ చేసే పనిని పంచాయతీ సిబ్బంది చేపట్టారు. శుక్రవారం బాపులపాడు మండలంలోని అన్ని పంచాయతీల్లో నిర్వహిస్తున్న పనివిధానాన్ని బాపులపాడు ఈవోపీఆర్డీ కార్యాలయం నుంచి డీఎల్పీవో సమీక్షించారు. ఈ సందర్భంగా డీఎల్పీవో మాట్లాడుతూ, పంచాయతీ నిర్వహించే పన్నుల విధానం ఇక నుంచి పారదర్శకంగా ఉండ బోతుందని చెప్పా రు. స్వర్ణ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి అసెస్మెంట్‌కు సంబం ధించిన వివరాలు ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు. దీనిని ప్రజలు కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి అసెస్మెంట్‌లో ఇళ్ల పన్ను, స్థలం సర్వే నెంబరు. ఆ స్థలం కొలతలతో పాటు యజమాని రేషన్ కార్డు, ఆధార్ కార్డు, సెల్ నెంబర్‌ను కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై గౌతమ్‌కుమార్

విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

గుడివాడ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిగతంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఒన్‌టౌన్ ఎస్సై గౌతమ్ కుమార్ అన్నారు. బేతవోలులోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులకు వ్యక్తిగత భద్రత, జాగ్రత్తలపై శక్తి టీమ్ సభ్యులు గూడపాటి శిరీషా, నాగమణిలతోపాటు ఎస్సై గౌతమ్ కుమార్ అవగాహన కల్పించారు. మహిళా కానిస్టేబుల్‌తో శక్తి టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఫోన్‌లో వచ్చే పోస్టులను నమ్మవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, యువశక్తి కానిస్టేబుల్ సురేంద్ర పాల్గొన్నారు.

మినుము విత్తనాల పంపిణీ

ఘంటసాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాల రైతు సేవా కేంద్రం నందు 30 శాతం రాయితీపై మినుము విత్తనాల పంపిణీని గ్రామసర్పంచ్ బాణావత్ వెంకటేశ్వరమ్మ శుక్రవారం ప్రారంభించారు. వ్యవసాయ శాఖ ద్వారా అందించే నాణ్యమైన విత్తనాల ద్వారా మంచి దిగుబడులు సాధించాలని వెంకటేశ్వరమ్మ సూచించారు. మండల వ్యవసా య శాఖాధికారి కె.మురళీకృష్ణ మాట్లాడుతూ మినుములు ధర కేజీ రూ.140లకు గానూ 30 శాతం రాయితీ పోనూ రూ.98 లకే రైతుకు గరిష్ఠంగా ఐదు ఎకరాలకు ఇస్తున్నామన్నారు. ఉపసర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, బండి పరాత్పరరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

» 3 BHK & 4 BHK LUXURIOUS EAST & WEST FACING FLATS (4272 Sq.ft) with 2 CAR PARKING, 2 FLATS PER FLOOR. AT TADEPALLI. ✆ 92464 95388
AJB -348

EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA. ✆ 99493 08940
AJB-225655

PLOT FOR SALE

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ, బందరు రోడ్డు, నున్న మాజీవీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర. 93985 76997.
AJB -110

WANTED

» ఉద్యోగ అవకాశాలు : ఎలక్ట్రికల్ పని తెలిసి అనుభవం లేకపోయినా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కానూరులో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. సంప్ర. సెల్ : 89858 11818
AJB - 194367

» సూపర్‌వైజర్‌గా విజయవాడలో పని చేయుటకు 10th లేదా ITI చదివిన యువకులు కావలెను. ఆసక్తి గలవారు సంప్ర:99418 40999, 99418 30999
AJB -194346

BUSINESS OFFER

» నిత్యం రద్దీగా ఉండే విజయవాడ, రాజీవ్ గాంధీ పార్క్‌లో ఫుడ్ స్టాల్స్ & షాప్స్ బిజినెస్ కొరకు సంప్రదించండి. 903 007 1111, 961 837 1111
AJB-194343

LAND FOR SALE

» NH 65, అనుకొని కొనతనపాడు గ్రామం, దావులూరు టోల్ గేట్ సమీపంలో ప్లాట్స్ & కమర్షియల్‌కి ఉపయోగించే 1.1 ఎకరం అమ్మకానికి కలదు. ✆ 90597 85978, 86393 51354
AJB - 194371

TO-LET COMMERCIAL

» గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ ప్రక్కన, హైదరాబాద్ నేషనల్ హైవేకు దగ్గర, 380 చ.గ.లో నిర్మించిన గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్, పెంట్ హౌస్ గల 3300 చ.అ.ల బిల్డింగ్ ఆఫీస్, గోడౌన్, రెసిడెన్సీలకు ఫ్లోర్ వైజు అద్దెకు ఇవ్వబడును ✆ 92464 77569
AJB -194298

REAL ESTATE

» బందరు రోడ్డుకి అతి దగ్గరలో కంకిపాడు జోన్‌లో "హరివిల్లు" వారి మెగా ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్‌లో థీమ్ పార్క్, క్లబ్ హౌస్, CC రోడ్స్ తో విల్లాస్ & విల్లాప్లాట్స్ కలవు. సంప్ర: ✆ 99633 28823
AJB -194294

» రిషి కన్సల్టెన్సీ : మా వద్ద ఇల్లు, ఇళ్ళ స్థలములు, అపార్ట్‌మెంట్స్ అందుబాటు ధరల్లో అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించగలరు. సెల్ : 73969 11007
AJB - 194284

» గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. సంప్ర. 9848986831.
AJG-246

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?



మీ కుటుంబ సభ్యులలో
మీ బంధుమిత్రులలో
మీ సహోద్యోగులలో
ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా?
అయితే వారికి తీపి గుర్తుగా
'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి
ఆత్మీయ శుభాకాంక్షలు
GST 5% Extra

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

అందిస్తోంది
25% సిటీ / జిల్లా ప్రకటనలకు డిస్కౌంట్
15% జోన్ ప్రకటనలకు డిస్కౌంట్

మచిలీపట్నం : 99854 11610, చల్లపల్లి : 99854 11331
కైకలూరు : 99854 09755 గుడివాడ : 99854 09737
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 119, 130
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.585

డాక్టర్ లక్ష్మీకమల కన్నుమూత



చల్లపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ డాక్టర్ పింగళి లక్ష్మీకమల (75) శుక్రవారం ఉదయం చల్లపల్లిలోని స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూశారు. సుదీర్ఘకాలం పాటు భర్త డాక్టర్ మధుసూదనరావుతో కలిసి చల్లపల్లిలో కళా నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ లక్ష్మీకమల వైద్య వృత్తిని కొనసాగించారు. సీనియర్ వైద్యులుగా, మంచి హస్తవాసి కలిగి వైద్య రంగంలో నిష్ణాతులుగా లక్ష్మీకమల దంపతులకు మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. లక్ష్మీకమలకు భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఇద్దరు కుమారులు వైద్యులుగా స్థిరపడ్డారు. శనివారం ఉదయం చల్లపల్లిలో డాక్టర్ లక్ష్మీకమల అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



తహసీల్దార్‌కు అర్జీ ఇస్తున్న రైతు సంఘం నాయకులు

బంటుమిల్లి కాల్వకు దాళ్వాకు నీరివ్వాలి

బంటుమిల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : బంటుమిల్లి ప్రధాన కాల్వ పరిధిలో దాళ్వా సాగుకు అనుమతి ఇప్పించాలంటూ తహసీల్దార్ భరత్‌రెడ్డికి రైతు సంఘం నాయకులు అర్జీ ఇచ్చారు. బంటుమిల్లి ప్రధాన కాలవ పరిధిలో బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలు సముద్ర తీరాన్ని ఆనుకుని ఉండడం వల్ల ఉప్పు శాతం అధికంగా ఉంటుందన్నారు. 90 శాతం భూముల్లో వరి తప్ప ఏ ఇతర పంటలు పండవన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా దాళ్వా లేక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. దాళ్వా లేకపోతే నేల చౌడు బారుతుందన్నారు. . బంటుమిల్లి ప్రధాన కాల్వకు మార్చి 31 వరకు నీరు విడుదల చేస్తే దాళ్వా పంట పూర్తి అవుతుందన్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి దాళ్వా పంటకు అనుమతి ఇవ్వాలని కోరారు. రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, సుజ్ఞానం జనార్దన్, అజయ్‌ఘోష్, మాజేటి శివశ్రీనివాసరావు, పొదిలి వెంకన్న, రైతుల తదితరులు పాల్గొన్నారు.



కోనేరుసెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

గౌతమ్ అదానీని అరెస్టు చేయాలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ స్థాయిలో అవినీతికి పాల్పడిన గౌతమ్ అదానీని వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బి. సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. అదానిని అరెస్టు చేయాలని కోరుతూ కోనేరుసెంటర్‌లో శుక్రవారం రాత్రి సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, అదానీ గ్రూపు అవకతవకలన్నింటిని స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలన్నారు. అదానీతో పాటు మరో ఆరుగురు ఎగ్జిక్యూటివ్‌లపై కేసు నమోదు చేయాలన్నారు. ధర్నాలో సీపీఎం నాయకులు కొడాలి శర్మ, సిహెచ్.రాజేష్, టి. చంద్రపాల్, ఎండి యూనస్, ఎంప బెనర్జి, బి. సత్యనారాయణ, ఈడే రామారావు తదితరులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మకు 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుతున్న నేతలు

ముత్యాలమ్మ మొక్కు తీర్చిన టీడీపీ నేతలు

ఘంటసాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు స్వీకరించి పరిపాలన కొనసాగిస్తుండటంతో వి.రుద్రవరం సర్పంచ్ వెనిగళ్ల రామకృష్ణ ప్రసాద్, ఘంటసాల టీడీపీ నేత తుమ్మల వెంకటేశ్వరరావు కోట ముత్యాలమ్మకు 108 టెంకాలు సమర్పించి మొక్కుబడిని తీర్చుకున్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, వెనిగళ్ల వెంకట జయలక్ష్మి, రావి సునీత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, అయినపూడి భాను ప్రకాష్, రావి నాగబాబు, అయ్యప్ప భక్తబృందం తదితరులు పాల్గొన్నారు.



కాజ్‌వే పనులను ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఐ గోవర్దన్, టీడీపీ నేతలు

గోవర్ధన్ చొరవతో ఎడ్లంక కాజ్‌వే పనులు ప్రారంభం

అవనిగడ్డ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఎన్ఆర్ఐ బొబ్బా గోవర్ధన్ సొంత ఖర్చుతో పాత ఎడ్లంక కాజ్ వే నిర్మాణ పనులను శుక్రవారం టీడీపీ నేతలు యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావులతో ప్రారంభించారు. ఎడ్లంక వద్ద వంతెన నిర్మించే ప్రతిపాదన ఉన్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్దప్రసాద్ తెలిపారని, అప్పటి వరకు గ్రామస్థులకు ఇబ్బంది కలుగకుండా తాత్కాలిక కాజ్ వే నిర్మిస్తున్నట్లు తెలిపారు. కర్రా సుధాకర్, కనగాల సత్యంబాబు, కొల్లూరి వాసు, ఇమ్మానియేలు, మేడికొండ విజయ్, చక్కా సత్యనారాయణ, ఒడుగు రవి, మాజీ సర్పంచ్ పీతా వెంకటేశ్వరరావులు ప్రశంసించారు.

గంగులవారిపాలెం రోడ్డులో 166 మొక్కలు నాటిన డాక్టర్లు

చల్లపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ చల్లపల్లి ప్రారంభించిన నాటి నుంచి పదేళ్లలో చల్లపల్లిలో 30 వేలకు పైగా మొక్కలు నాటినట్లు స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ డీఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛ ఉద్య మం ఎంతో దోహపడుతోందన్నారు. 3300వ రోజు స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం లో భాగంగా శుక్రవారం హైవే రోడ్డు నుంచి గంగులవారి పాలెం వెళ్లే రోడ్డులో ఇరువైపులా 166 మొక్కలు నాటారు. స్వచ్ఛ చల్లపల్లి సారథి డాక్టర్ టి.పద్మావతి, డాక్టర్ ఎం.వరప్రసాద్, గంగులవారిపాలెం పెద్ద బాలకోటయ్య పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న డాక్టర్ ఎం.వరప్రసాద్ దంపతులు

నిరుపయోగంగా రక్షిత నీటి పథకాలు

● పూర్తి స్థాయి నిధుల కోసం ఎదురుచూపులు

అంధ్రజ్యోతి - ఘంటసాల : ప్రజల దాహార్తిని తీర్చే రక్షిత మంచినీటి పథకాలు నిర్మించిన పాలకులు పూర్తి స్థాయిలో నిధులు సమకూర్చకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ఘంటసాల మండలం ఘంటసాల, లంకపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్యను టీడీపీ నేతలు తుమ్మల చౌదరిబాబు, అయినపూడి భాను ప్రకాష్, పరిశె చలపతి అప్పటి రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఘంటసాలకు రూ.26 లక్షలు, లంకపల్లికి రూ.20 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఘంటసాల గ్రామపంచాయతీ పరిధిలో ఇప్పటికే మెయిన్ విలేజ్‌లో ఒకటి, ఘోటకం కాలనీలో మరొకటి రక్షిత మంచినీటి పథకాలు ఉన్నాయి. అంబేడ్కర్ నగర్, నందంవారి బజార్ కాలనీల ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. కొత్తగా మంజూరైన పథకంలో అంబేడ్కర్ నగర్‌లో ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి పనులు పూర్తి చేశారు. రక్షిత మంచినీటి పథకానికి సంబంధించి పైపులైన్ నిర్మాణానికి నిధులు లేకపోవటంతో పథకం నిరుపయోగంగా మారింది. గ్రామానికి సమీపంలో ఉన్న బోళ్లపాడులో ఉన్న బోరు నుంచి ఘోటకం కాలనీరక్షిత మంచినీటి పథకానికి ప్రస్తుతం నీరు సరఫరా చేస్తుండగా, దాని పక్కనే మరో బోరు ఏర్పాటు చేసి కొత్తగా నిర్మించిన రక్షిత మంచినీటి ద్వారా ఇతర కాలనీలకు అందించాలని భావిస్తున్నారు. పైపులైన్, బోరు, మోటారుషెడ్డు, విద్యుత్ సరఫరా, మోటారుకు సుమారు రూ.20 లక్షలు అవసరముందని అంచనా. ఈ పథకం పూర్తయితే సుమారు 700 కుటుంబాలకు మంచినీటి సమస్య తీరనుంది. లంకపల్లిలో మెయిన్ విలేజ్‌లో ఒక ట్యాంక్ ఉండగా, ప్రజల మంచినీటి అవసరాల కోసం రూ.20 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యంలో మరో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేసి నిర్మాణం పూర్తి చేశా రు. పైపులైన్ నిర్మాణానికి నిధులు లేకపోవటంతో ఈ పథకం కూడా అలంకార ప్రాయంగానే మారింది. పథకానికి సుమారు రూ.5 లక్షల వరకు అవుతాయని అంచనా. జడ్పీ నిధుల నుంచి రూ.2.30 లక్షల నిధులు మంజూరు కాగా, మిగిలిన నిధులను మంజూరు చేయాలంటూ టీడీపీ నేతలు ఇటీవల ఎంపీడీవో సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. లక్షలాది రూపాయల నిధులతో రెండు గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలను నిర్మించి పూర్తి చేసినా అధికారులు నిధులు పూర్తిస్థాయిలో సమకూర్చకపోవటంతో ప్రజలు తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి పూర్తిస్థాయిలో నిధులు అందించి తాగునీటి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



ఘంటసాల, లంకపల్లిలో నిర్మించిన రక్షిత నీటి పథకాలు

నిధులు రాగానే పైపులైన్ నిర్మాణం

ఘంటసాల, లంకపల్లి గ్రామాల్లో కొత్తగా నిర్మాణం చేసిన రక్షిత మంచినీటి పథకాలకు సంబంధించి పైపులైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు కావాల్సి ఉంది. ప్రతిపాదనలు పంపా. నిధులు మంజూరు కాగానే పైపులైన్ ఏర్పాటు చేసి రక్షిత మంచినీటి పథకాలను ప్రారంభిస్తాం.

- సుగుణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ఉపాధి పనులను త్వరగా పూర్తి చేయాలి

మచిలీపట్నం టౌన్ నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఉపాధి హామీ పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా పీడీ ఎన్‌వి శివప్రసాద్ యాదవ్ అన్నారు. పీవో, ఏపీవోలత గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సీసీ రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. గోకులాలు, ఇప్పటి వరకు 61 లక్షల పనిదినాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు.

ఉచిత వైద్యశిబిరం రేపు

మచిలీపట్నం టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఈనెల 24న నిర్వహించనున్న ఉచిత మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విబో ఆసుపత్రి డాక్టర్ టి. విశ్వనాథ్ పిలుపునిచ్చారు. మచిలీపట్నం ఐఎంఏ హాలులో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో విశ్వనాథ్ మాట్లాడుతూ, బోదకాలు, థైరాయిడ్, మొలలు, పులిపిర్లు, సొరియాసిస్ రోగులు పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్, ఫణికుమార్, అగస్తేశ్వరరావు, వెంకట్రావు, శివరామకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన

మచిలీపట్నం టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు వృత్తిపరమైన నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా ఉద్యోగావకాశాలు సులభంగా లభిస్తాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి పి.బి.సాల్మన్‌రాజు అన్నారు. కేడీసీసీ బ్యాంకులో శుక్రవారం లేడీయాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు ట్యాక్సేషన్‌పై 31 రోజుల శిక్షణా తరగతులను ప్రారంభించారు. కేడీసీసీ బ్యాంకు జనరల్ మేనేజర్ బి.ఎల్. చంద్రశేఖర్, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ వి. సుందరలక్ష్మి, ట్రైనింగ్ కోఆర్డినేటర్లు లంకిశెట్టి హరనాథబాబు, మున్వర్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

యార్లగడ్డలో పశువైద్య శిబిరం

చల్లపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కృష్ణామిల్క్ యూనియన్ ఆధ్వర్యంలోమండల పశువైద్యుల సహకారంతో యార్లగడ పాలకేంద్రం ఆవరణలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకట రమణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పాడి, చూడి పశువులకు, లేగ దూడలకు పరీక్షలు నిర్వహించి మందులు, మినరల్ మిక్చరు, లివర్ టానిక్ అందించారు. పాలసంఘం అధ్యక్షులు బొబ్బా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మిల్క్ యూనియన్ మేనేజర్ గోపీనాథ్, ఏజీఎం అన్వేష్, విశ్రాంత ఏడీ లింగం ప్రసాద్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మనోజ్, డాక్టర్ నందకిషోర్, సూపర్‌వైజర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్మశానవాటిక అభివృద్ధికి రూ.50 వేల విరాళం

చల్లపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఒకటో వార్డులో హిందూ శ్మశానవాటిక అభివృద్ధి కోసం చల్లపల్లి ప్రముఖులు వరదా రామలింగేశ్వరరావు - రాణి దంపతులు రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డీఆర్‌కె.ప్రసాద్‌కు విరాళం చెక్కును అందించారు. విరాళం అందించిన రామలింగేశ్వరరావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

కోడూరు - అవనిగడ్డ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

కోడూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కోడూరు - అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదిక పూర్తి చేయాలని సీపీఎం నేత శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణం నిలిచిపోవుటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి పోలాబత్తిన మోహన్‌రావు, కొప్పనాతి తాతయ్య, బత్తిన రాజగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



మినుము విత్తనాల పంపిణీ

ఘంటసాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాల రైతు సేవా కేంద్రం నందు 30 శాతం రాయితీపై మినుము విత్తనాల పంపిణీని గ్రామసర్పంచ్ బాణావత్ వెంకటేశ్వరమ్మ శుక్రవారం ప్రారంభించారు. వ్యవసాయ శాఖ ద్వారా అందించే నాణ్యమైన విత్తనాల ద్వారా మంచి దిగుబడులు సాధించాలని వెంకటేశ్వరమ్మ సూచించారు. మండల వ్యవసా య శాఖాధికారి కె.మురళీకృష్ణ మాట్లాడుతూ మినుములు ధర కేజీ రూ.140లకు గానూ 30 శాతం రాయితీ పోనూ రూ.98 లకే రైతుకు గరిష్టంగా ఐదు ఎకరాల వరకు ఇస్తున్నామన్నారు. ఉపసర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్, బండి పరాత్పరరావు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం

అవనిగడ్డ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ప్రాధానత ఇస్తుందని పార్టీ నేతలు బొబ్బా గోవర్ధన్, యాసం చిట్టిబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. అవనిగడ్డ ఏడో వార్డులో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. టీడీపీ అభిమానులంతా సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. పార్టీ నేతలు కర్రా సుధాకర్, మేడికొండ విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన

అవనిగడ్డ రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వేకనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ధన్వంతరి జయంతి వేడుకలు జరిగాయి. ఆరోగ్యభారతి జిల్లా అధ్యక్షుడు గుడిసేవ విష్ణుప్రసాద్ వ్యక్తి ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం, గ్రామ ఆరోగ్యం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ వంగర శేషగిరిరావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సీపీఆర్ విధానం వివరించారు. హెచ్ఎం లక్ష్మీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, డి.గోపి, ఎ.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక కుంకుమ పూజలు

కోడూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మాచవరం రామేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. 600 మంది కుంకుమ పూజలో పాల్గొన్నట్లు నిర్వాహకులు కోట నాగేశ్వరరావు తెలిపారు. మండలి వెంకట్రామ్, మత్తి శ్రీనివాసరావులను నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. అన్నసమారాధన జరిగింది. **మచిలీపట్నం టౌన్** : కార్తీకమాసం సందర్భంగా మచిలీపట్నంలోని ప్రముఖ శివాలయాల్లో శుక్రవారం అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. రాబర్ట్సన్‌పేట రామలింగేశ్వర స్వామి, బచ్చుపేట భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి, కొజ్జిల్లిపేట నాగేశ్వర స్వామి, సర్కిల్‌పేట కంచి కామాక్షి దేవాలయాల్లో పరమశివునికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.

కాశీ విశ్వేశ్వరస్వామికి విశేష పూజలు

బంటుమిల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని అర్తమూరు అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించి భారీ అన్నసమారాధన చేశారు. ఆలయ అర్చక స్వాములు సత్యనారాయణప్రసాద్, సురేష్, శరత్‌బాబు ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిపారు.

వీనులవిందుగా గాత్రకచేరి



మచిలీపట్నం టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : చిత్రకళా సంసద్‌లో కార్తీకమాసం సందర్భంగా శైవమహాపీఠం గౌరవాధ్యక్షుడు సింగరాజు గోవర్ధన్, కార్యదర్శి మల్లంపల్లి కుమార్ పరమశివునికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రముఖ సంగీత విద్వాంసులు కాళీపట్నపు ఉమ, సింగరాజు కల్యాణి, ఎల్. విజయలక్ష్మి ఆలపించిన భక్తి గీతాలు ప్రేక్షకులకు వీనుల విందు చేశాయి.



శంకరమఠంలో ప్రత్యేక కార్యక్రమాలు రేపు

మచిలీపట్నం టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం సందర్భంగా ఈనెల 24న బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శంకరమఠంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వేమూరి రామకృష్ణారావు తెలిపారు. లలిత సహస్ర నామ పారాయణ, విష్ణుసహస్ర నామ పారాయణలు, దక్షిణామూర్తి వైభవం, సనాతన హిందూ ధర్మ విశిష్టతపై ఉపన్యాసాలు ఏర్పాటు చేశామన్నారు. బ్రాహ్మణ బంధువులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ.ఆర్.కె. మూర్తి, బ్రాహ్మణ సేవా సంఘ నాయకులు ఎం. సుబ్రహ్మణ్యం, వి.ఎస్.ఎస్.ఆర్. శర్మ, పి.వి. ఫణి కుమార్, కాళీపట్నపు రఘుశర్మ తదితరులు పాల్గొన్నారు.

లక్ష బిల్వార్చన నేడు

మోపిదేవి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : టేకుపల్లిలోని బాలాపార్వతీ సమేత శ్రీ రామేశ్వర స్వామివారి దేవస్థానంలో 23వ తేదీ శనివారం లక్ష బిల్వార్చన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న గోపు సత్యనారాయణ

గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ

మచిలీపట్నం టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం నిధులను కేటాయించడం ముదావహమని తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ అన్నారు. జి.కానూరులో సిమెంటు రోడ్డు పనులను గోపు సత్యనారాయణ ప్రారంభించారు. పంచాయతీ రాజ్ డీఈ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, నాయకులు దివి మహేష్, బొలిశెట్టి నాని, జి.కనకయ్య గమిడి శ్రీనివాసరావు, జొన్నల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

మోపిదేవి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆయా గ్రామాలకు మంజూరైన సిమెం ట్ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ డీఈ పి.సురేష్‌బాబు తెలిపారు. పెదకళ్లేపల్లిలో రూ.19.09 లక్షల నిధులతో నిర్మిస్తున్న రహదారి పనులను ఆయన పరిశీలించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణం నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలన్నారు. వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, పంచాయతీ రాజ్ ఏఈ బి.శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు అరజా కిరణ్ కాంత్ తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

» 3 BHK & 4 BHK LUXURIOUS EAST & WEST FACING FLATS (4272 Sq.ft) with 2 CAR PARKING, 2 FLATS PER FLOOR. AT TADEPALLI. ✆ 92464 95388

AJB -348

EDUCATION

» శ్రీనివాస దిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940

AJB-225655

PLOT FOR SALE

» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి మీ, బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర. 93985 76997.

AJB -110

WANTED

» ఉద్యోగ అవకాశాలు : ఎలక్ట్రికల్ పని తెలిసి అనుభవం లేకపోయినా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కానూరులో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. సంప్ర. సెల్ : 89858 11818

AJB - 194367

» సూపర్‌వైజర్‌గా విజయవాడలో పని చేయుటకు 10th లేదా ITI చదివిన యువకులు కావలెను. ఆసక్తి గలవారు సంప్ర:99418 40999, 99418 30999

AJB -194346

BUSINESS OFFER

» నిత్యం రద్దీగా ఉండే విజయవాడ, రాజీవ్ గాంధీ పార్క్‌లో ఫుడ్ స్టాల్స్ & షాప్స్ బిజినెస్ కొరకు సంప్రదించండి. 903 007 1111, 961 837 1111

AJB-194343

LAND FOR SALE

» NH 65, ఆనుకొని కొనతనపాడు గ్రామం, దావులూరు టోల్ గేట్ సమీపంలో ప్లాట్స్ & కమర్షియల్‌కి ఉపయోగించే 1.1 ఎకరం అమ్మకానికి కలదు. ✆90597 85978, 86393 51354

AJB - 194371

TO-LET COMMERCIAL

» గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ ప్రక్కన, హైదరాబాద్ నేషనల్ హైవేకు దగ్గర, 380 చ.గ.లో నిర్మించిన గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్, పెంట్ హౌస్ గల 3300 చ.అ.ల బిల్డింగ్ ఆఫీస్, గోడౌన్, రెసిడెన్సీలకు ఫ్లోర్ వైజు అద్దెకు ఇవ్వబడును ✆ 92464 77569

AJB -194298

REAL ESTATE

» బందరు రోడ్డుకి అతి దగ్గరలో కంకిపాడు జోన్‌లో "హరివిల్లు" వారి మెగా ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్‌లో థీమ్ పార్క్, క్లబ్ హౌస్, CC రోడ్స్ తో విల్లాస్ & విల్లాప్లాట్స్ కలవు. సంప్ర: ✆ 99633 28823

AJB -194294

» రిషి కన్సల్టెన్సీ : మా వద్ద ఇల్లు, ఇళ్ళ స్థలములు, అపార్ట్‌మెంట్స్ అందుబాటు ధరల్లో అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించగలరు. సెల్ : 73969 11007

AJB - 194284

» గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. సంప్ర॥ 9848986831.

AJG-246

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

రూ.220/-

30% EXTRA

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?



మీ కుటుంబ సభ్యులలో మీ బంధుమిత్రులలో మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా? అయితే వారికి తీపి గుర్తుగా 'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి ఆత్మీయ శుభాకాంక్షలు

GST 5% Extra

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

అందిస్తోంది

సిటీ / జిల్లా ప్రకటనలకు 25% డిస్కౌంట్

జోన్ ప్రకటనలకు 15% డిస్కౌంట్

మచిలీపట్నం : 99854 11610, చల్లపల్లి : 99854 11331

కైకలూరు : 99854 09755 గుడివాడ : 99854 09737

ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు

✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు

✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,

డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234